నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 15 జూన్ 2023
1

సర్వర్ డౌన్

- కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం మీసేవ దగ్గర దరఖాస్తుదారుల బారులు
- తహసీల్దార్ ఆఫీసుకు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు
- మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారుల గంటలకొద్దీ నిరీక్షణ



నవ తెలంగాణ దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష సాయం ఎందరికందుతుందో ఏమోగానీ ఇప్పుడైతే సర్టిఫికెట్లు, జిరాక్సుల కోసం దరఖాస్తుదారుల జేబుకు చిల్లు పడుతోంది. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందాలనే ఆలోచనతో ఉన్న వారి అవసరాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ వసూళ్లకు దిగుతున్నట్లు సమాచారం. చేతి, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బీసీలలోని 15 కులాలకు తొలివిడతలో అవకాశం కల్పించింది. ఆయా కులాలకు చెందినవారు కుల ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాలు, తహసీల్దార్ ఆఫీసుల ఎదుట బారులు తీరుతున్నారు.

కిటకిటలాడుతున్న మీ సేవ కేంద్రాలు

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రూ.లక్ష సాయం పథకం కింద ముందుగా దరఖాస్తు చేసుకుంటే మనకే వస్తుందంటూ కొందరు ప్రచారం చేయడంతో ఆశావహులంతా ఒకేసారి దరఖాస్తు చేసుకునేందుకు ముందుకొచ్చారు. రెండురోజులుగా మీసేవ కేంద్రాలన్నీ కిటకిటలాడాయి.

కుప్పలు, తెప్పలుగా దరఖాస్తులు

మీసేవ కేంద్రాల్లో నమోదు చేసిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయానికి కుప్పలు తెప్పలుగా చేరుతున్నాయి. దౌల్తాబాద్ మండలం 1350 నుంచి 1500 వరకు దరఖాస్తులు అందినట్లు తెలుస్తోంది. తహసీల్దార్ ఆఫీసుకు చేరిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రూ.45కు బదులు రూ.100 వసూలు

పల్లె ప్రాంతాలనుంచి వస్తున్న నిరక్షరాస్యుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మీసేవ కేంద్రాల నిర్వాహకులు కొందరు ఒక్కో సర్టిఫికెట్ నమోదుకు రూ.45 తీసుకోవాల్సి ఉండగా రూ.100 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. పాత సర్టిఫికెట్ లేని వారి నుంచి ఇంకా ఎక్కువ మొత్తంలోనే తీసుకుంటున్నట్లు సమాచారం. నిర్వాహకులు అడిగినంత ఇవ్వకపోతే సర్టిఫికెట్ సకాలంలో రాదన్న భయంతో అడిగినంత చెల్లించుకుంటున్నట్లు తెలిసింది.

20 ఆఖరు తేదీ

రూ.లక్ష సాయం పథకం కోసం బీసీ సంక్షేమ శాఖ ప్రకటించిన 15 కులాలకు తొలివిడతలో అవకాశం కల్పించింది. దరఖాస్తులను సమర్పించేందుకు ఈనెల 20 తేదీ ఆఖరు గడువుగా ప్రకటించింది. అందులో సగర ఉప్పర, నాయీబ్రాహ్మణ, రజక, కుమ్మరి శాలివాహన, అవుసుల, కంసాలి, వడ్రంగి శిల్పులు, వడ్డెర, కమ్మరి, కంచరి, మేదర, కృష్ణబలిజపూస, మేర టైలర్స్, ఆరె కటిక, ఎంబీసీ కులాల వారికి తొలివిడతలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

సర్టిఫికెట్లను అందిస్తాం

మీసేవ కేంద్రాల్లో నమోదు చేసిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకున్నాం. సోమవారం నుంచి తమ సిబ్బందికి ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించాం. సకాలంలోనే సర్టిఫికెట్లు అందిస్తాం.

– దండి సుజాత, తహసీల్దార్

మధ్యాహ్న భోజన కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలి



సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ తుఫాన్ రూరల్ మనోహరాబాద్

మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి అక్షయ పాత్రకు అప్పగించొద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం తూప్రాన్ డివిజన్ ఆర్డీఓ క సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి 100 మంది మధ్యాహ్న భోజనం పథకంలో కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చాలీచాలని జీతాన్నిచ్చినా పని చేశారన్నారు. నాలుగైదు నెలలకు ఒకసారి బిల్లులు వచ్చినా వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తీసుకువచ్చి మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టారన్నారు. గత సంవత్సరం క్రితం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.మూడు వేల జీతాన్ని ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు అమలు చేయకున్నా పని చేశారని అన్నారు. గత రెండు రోజుల క్రితం స్కూలు ప్రారంభమైన మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో బలవంతపు సంతకాలు చేయించి మధ్యాహ్న భోజనం కార్మికులం తొలగించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బలవంతపు సంతకాలు చేయించిన వారిపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం వండిన 25 నిమిషాలకు విద్యార్థులకు భోజనం పెట్టాలన్న తీర్పును జిల్లాలో ఉల్లంఘిస్తున్నారని అన్నారు. స్వచ్ఛంద సంస్థలైన ఇస్కాన్, అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పజెప్పడాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజనం కార్మికులతో స్వచ్ఛంద సంస్థ వాహనాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుశీల ,లక్ష్మి కల్పన, నాగలక్ష్మి, ప్రమీల ,రాజమణి ,ఎల్లమ్మ ,భారతి, నాగమణి ,భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి



బస్సుయాత్రను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల

నవతెలంగాణ-సంగారెడ్డి

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18నుంచి రాష్ట్ర వ్యాప్త బస్సు జాత ప్రారంభం అవుతున్నదని.. ఈయాత్ర 25న సంగారెడ్డికి వస్తున్నది కాబట్టి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో బుధవారం ప్రజాసంఘాల బాధ్యుల సమావేశం నిర్వహించి.. యాత్రం జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ జి. సాయిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లైనా పేదల సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం మాటమీద నిలబడలేదని ఎద్దేవా చేశారు. పేదలందరికీ వెంటనే ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ పేదలకు ఇవ్వాలన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తామని సీఎం అసెంబ్లీ సాక్షి చెప్పినా.. అది కలగానే మిగిలిపోయిందన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నా.. వారికి అప్పనంగా రెగ్యులరైజ్ చేసి పట్టాలిస్తున్నదని.. కానీ పేదలు ప్రభుత్వ స్థలంలో 100 గజాల ఇంటి నిర్మాణం కోసం గుడిసెలు వేస్తే లాఠీచార్జ్ చేయిస్తూ గుడిసెలు ఖాళీ చేయిస్తున్నదని ఆరోపించారు. అనేకమంది పేదలు గూడు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలకు 100 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి స్థలానికి పట్ట ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలందరికీ ఇవ్వాలని చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బస్సుజాతలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నర్సింలు, యాదవ రెడ్డి, యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులలో పండుగ చేయించారు

వాటి దగ్గట్టు బిల్లులు ఇవ్వలేరు



నవతెలంగాణ చిలిపిచెడ్

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ వినోద అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచులు వారి బాధను వ్యక్తం చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగ చేయించారు. వాటి తగ్గట్టు బిల్లులు ఇయ్యలేరు. అధికారులు చెప్పింది ఒక్కటి చేసింది ఇంకొకటి. రూ.50 వేలు ఇస్తామని ప్రచారం చేశారు. రూ.30 వేలు ఇచ్చారు. ఫ్లెక్సీలకు రూ.5 వేలు ఎలా పట్టుకుంటారు' అని ఎంపీడీవో శశిప్రభను జగ్గంపేట సర్పంచ్ మంతప్పతో పాటు మండలానికి చెందిన పలువురు సర్పంచులు ప్రశ్నించారు. సర్పంచుల మీద పగపట్టినట్టుందని వాపోయారు. ఒక్కో గ్రామ పంచాయతీలో చెరువుల పండుగలకు రూ.60 నుండి రూ.80 వేల వరకు ఖర్చు చేశామని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శశిప్రభ మాట్లాడుతూ ఈ విషయాన్ని పై అధికారులకు రాసి పంపిస్తామన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి సగానికి పైగా సర్పంచులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు రాకపోవడంతో అర్ధాంతరంగా ముగిసిపోయింది. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మిషన్ భగీరథ డి ఈఈ కిషన్, మిషన్ భగీరథ ఏఈలు సురేష్, అన్వేష్ రెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ ఆదర్శ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు, వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి, పి ఆర్ఏఈ మధుబాబు, ఏపీవో శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలింపు
- మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు ఆదేశం



నవ తెలంగాణ నర్సాపూర్

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగ్రాతులను ఆమె కాన్వాయ్‌లో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బుధవారం మధ్యాహ్న ప్రాంతంలో నర్సాపూర్ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో టిప్పర్. కారు ఢీకొన్నాయి. దీంతో కారులో ఉన్నవారికి తీవ్ర గాయాలయి అల్లాడుతున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి నర్సాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలకు వస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి వాహనం ఆపి వారి వద్దకు వెళ్లారు. వారు పడుతున్న ఇబ్బందులను చూసి. గాయపడిన వారిని ఆమె కాన్వాయ్‌లో ఎక్కించుకొని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు సునీతారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పల్లె పల్లెనా ప్రగతి పండగ జరగాలి



జిల్లా కలెక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని ప్రతీ గ్రామపంచాయతీలో ఈనెల 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం పండగ వాతావరణంలో జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేటి నుంచి ఈనెల 19 వరకు నిర్వహించనున్న ఆయా ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేడు జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రగతి దినోత్సవం అంగరంగ వైభవంగా పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యక్షంగా మమేకమై చేయాల్సిన కార్యక్రమం పల్లె ప్రగతి దినోత్సవమన్నారు. ప్రతీ ఇంటిని పండగ రోజు అలంకరించుకునేలా ప్రోత్సహించాలన్నారు. తాగునీటి ట్యాంకులను, మురుగు కాలువలను, రోడ్లను శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు మావిడి తోరణాలు, విద్యుద్దీకరణతో సుందరీకరించాలన్నారు. ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను పూలు, మామిడి తోరణాలతో అలంకరించి ప్రదర్శించాలన్నారు. ప్రజలకు తెలిసేలా, కార్యక్రమంలో పాల్గొనేలా ముందు రోజు రాత్రి టామ్ టామ్ వేయించాలని సూచించారు. అన్ని కమిటీలు, ప్రజలు ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో ఉన్న అధికారులు, అందరూ పాల్గొనేలా చూడాలని, ఊరేగింపుగా సభాస్థలికి వెళ్లాలన్నారు. గ్రామ పంచాయతీ భవనం కొత్తగా మంజూరైన గ్రామపంచాయతీలు శంకుస్థాపన చేసుకోవాలని సూచించారు. సఫాయి కార్మికులను సన్మానించాలని, శానిటేషన్ కిట్ ప్రతి ఒక్క సఫాయి కార్మికులకు అందించాలని సూచించారు. అదేవిధంగా 16న తెలంగాణా పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఆయా మున్సిపల్ కమిషనర్లు గైడ్లెన్స్ మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జూన్ 17న తెలంగాణ గిరిజనోత్సవం ఘనంగా నిర్వహించాలని, జిల్లాలోని 81 గిరిజన గ్రామపంచాయతీలలో నిర్వహించాలన్నారు. వారి వారి సంప్రదాయ దుస్తులలో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి పూజలు చేయాలని, సేవాలాల్ మహారాజ్ దేవాలయం/ చిత్రపటానికి పూజలు నిర్వహించాలన్నారు. అనంతరం సమావేశం నిర్వహించి, గిరిజన అభివద్ధి గురించి వివరించాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో పదవ తరగతిలో 10/10 జి పి సాధించిన విద్యార్థులను, ఉన్నత పదవిలో ఉన్న అధికారులను గుర్తించి సన్మానించాలన్నారు. జూన్ 18న తెలంగాణ మంచినీళ్ల పండగను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి మామిడి తోరణాలతో అలంకరించాలని సూచించారు. 19న తెలంగాణ హరితోత్సవం జరపాలని, ప్రతి గ్రామపంచాయతీలో 1000 నుండి 1500 మొక్కలు నాటేలా ప్రణాళిక చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వీలున్నచోట శతాబ్ది ఉత్సవాల పార్కు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయా ఉత్సవాల నిర్వహణకు సంబంధిత అధికారులు ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సజావుగా కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా పోరాటాలు స్ఫూర్తిదాయకం



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి వేడుకలు

నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

చేగువేరా స్ఫూర్తితో విద్యా, ఉపాధి అవకాశాలపై పోరాటాలకు నేటితరం యువత సన్నద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సింగ్ రెడ్డి నాగరాజు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక లోఎస్ఎఫ్ఐ కార్యాలయంలో చేగువేరా 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సింగిరెడ్డి నాగరాజు "చే" చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేరా ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి పేద ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత చేగువేరాదని వారు అన్నారు. వైద్య వృత్తిని పక్కనపెట్టి విద్యార్థి యువత కార్మిక కర్షక ప్రజలను ఆదుకోవడానికి సామ్రాజ్యవాదుల గుండెల్లో రైలులా పరిగెత్తిన గొప్ప పోరాట యోధుడు చేగువేరా అని వారు కొనియాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు చేగువేరా అని వారు అన్నారు. ఎన్నో మంత్రి పదవులు అనుభవించిన మంత్రి పదవిలో ఉన్న అని చూడకుండా కార్మికులతో కలిసి పని చేసిన గొప్ప నాయకుడు అని వారు అన్నారు. నేటితరం వైద్యులు చేగువేరా స్ఫూర్తితో ఉచిత వైద్యం అందించడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. చె" స్ఫూర్తితో నేటితరం యువత ఉద్యోగ ఉపాధి సాధనకై పోరాటాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి హక్కులను కాలరాస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని కెసిఆర్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని వారు ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు యువత సన్నద్ధం కావాలని వారు పిలిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్ ,కొండల్ రెడ్డి ,జ్ఞాన్ కుమార్ ,విష్ణు ,శ్రీనివాస్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - సిద్దిపేట

చేగువేరా స్ఫూర్తితో విద్యా ఉపాధి అవకాశాలపై పోరాటాలకు నేటితరం యువత సన్నద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ పిలుపునిచ్చారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో చేగువేరా 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగువేరా ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి, పేద ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత చేగువేరాదని అన్నారు. వైద్య వృత్తిని పక్కనపెట్టి విద్యార్థి , యువత , కార్మిక, కర్షక ప్రజలను ఆదుకోవడానికి, సామ్రాజ్యవాదుల గుండెల్లో రైలు పరుగెత్తించిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహించారని, మంత్రి పదవిలో ఉన్న అని చూడకుండా, కార్మికులతో కలిసి పని చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. నేటితరం వైద్యులు చేగువేరా స్ఫూర్తితో ఉచిత వైద్యం అందించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చేగువేరా స్ఫూర్తితో నేటితరం యువత ఉద్యోగ ఉపాధి సాధనకై పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా, వారి హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్న కెసిఆర్ యువతను మోసం చేశాడని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు యువత సన్నద్ధం కావాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ , నాయకులు నవీన్, భాను, రాజు, శివ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

అక్షర ప్లానెట్ స్కూల్ సీజ్

- ఎంఈఓ యాదగిరి
- యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన అక్షర ప్లానెట్ పాఠశాలను సీజ్ చేసినట్లు ఎంఈఓ యాదగిరి తెలిపారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అక్షర ప్లానెట్ స్కూల్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఎంఈఓ స్కూల్ యాజమాన్యానికి నోటీసులు అందజేసినా పట్టించుకోకపోవడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు స్పందించారు. ఎంఈఓ తో ఆ స్కూల్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు సీజ్ చేయించారు. పాఠశాల గుర్తింపును పూర్తిగా రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ తూప్రాన్ మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘటించి అక్షర ప్లానెట్ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం పర్మిషన్ రాకుండానే ప్రచారం చేస్తూ ఇప్పటి వరకు 300 అడ్మిషన్స్ ప్రారంభించారని తెలిపారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారన్నారు. అక్షర ప్లానెట్ ప్రైవేటు స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. మోసపూరితంగా అడ్మిషన్లు చేయిస్తున్నారన్నారు. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘటించి పాఠశాలను నడుపుతున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎంఈఓ చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు. చట్టం ప్రకారం పాఠశాలలను నడిపేందుకు ఆరు నెలల ముందే అనుమతి తీసుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటివరకు పర్మిషన్ లేకుండానే చాలామంది విద్యార్థులను అడ్మిషన్ చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ సంతోష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ నెల 20 తర్వాత సమ్మెలోకి వెళ్తామని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ తునికి మహేష్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సమ్మె నోటీస్ డీఎల్‌పీవోకు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ తునికి మహేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నిర్లక్ష్యంగా ఉన్నారని ఏళ్ల తరబడిగా గ్రామపంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలకు సంబంధించిన వారు పనిచేస్తూ నిత్యం గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటర్, లైట్లు పారిశుద్ధ్యం లాంటి పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు లేక చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ పెట్టి చాకిరీ చేయించుకోవడం ఇంతవరకు సమర్థించమని బంగారు తెలంగాణ అంటూ దశాబ్ద ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని పర్మినెంట్ చేయాలని పనిముట్లు ఇవ్వాలని కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఇవ్వాలని ఇన్సూరెన్స్ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ గారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల అందరి పేర్లు వెంటనే ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేయాలని, అధికారుల వేధింపులు ఆపాలని రాజకీయ నాయకులు వేధింపులాపాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు ఈ, ఎస్,ఐ పి,ఎఫ్ అమలు చేయాలని ప్రమాద భీమా 10లక్షలు ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, శ్రీకాంత్, రాజమౌళి, పర్శములు, రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం



హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో వైద్య, ఆరోగ్య ఉత్సవాలలో భాగంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ కిట్, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తుందన్నారు. హుస్నాబాద్ లోరూ. 12 కోట్ల 6 లక్షలతో మాతా శిశు సంరక్షణ కేంద్రం, 30 పడకల ఆసుపత్రిని 50 పడకల సామర్థ్యం గల కమ్యూనిటీ ఆసుపత్రిగా మార్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి భూక్య మంగా వైద్యాధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి ట్రిపుల్ ఐటీ విద్యార్థిని మృతదేహం



గౌరైకల్ శోకసంద్రం

నవతెలంగాణ-వట్‌పల్లి

బాసర ట్రిపుల్ ఐటీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న దీపిక అనే అమ్మాయి గత మంగళవారం బాత్రూంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. కాగా బుధవారం దీపిక మతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నేరుగా స్వగ్రామమైన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం గౌరైకల్ గ్రామానికి తీసుకువచ్చారు. అయితే దీపిక మృతి విషయం తెలిసి.. వివిధ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు మంగళవారం సాయంత్రమే గౌరైకల్ గ్రామానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మృతదేహం స్వగ్రామానికి రావడంతో గ్రామమంతా శోకసముద్రమయింది. తమ ఆశలను నెరవేర్చేందుకు ఉన్నత విద్యకోసం వెళ్లిన కూతురు.. అకాల మరణంతో విగతజీవిగా రావడం చూసి దీపిక తండ్రికి ఛాతిలో నొప్పి రాగా ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. యాజమాన్య వేధింపులతోనే దీపిక మృతి చెందిదంటూ ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. వారి రోదనలు చూసిన ప్రతీ ఒక్కరి కండ్లలో నీళ్ల తిరిగాయి. మధ్యాహ్నం సుమారు రెండున్నర ప్రాంతంలో ఇంటి నుండి శవయాత్రను ప్రారంభించి.. నాలుగు గంటలకు తమ సొంత భూమిలో అంత్యక్రియలను పూర్తి చేశారు.

నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ రాయపోల్

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి రైతులను మోసం చేసినట్లు తెలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ఫర్టిలైజర్ యజమానులు రైతుల అవసరాలను గుర్తించి నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను విక్రయించినట్లు తెలిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఏవో నాగరాజు, ఏఈవో ప్రశాంత్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, ఫర్టిలైజర్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

గజంలోతు గుంతలు






- సిద్దాపూర్ నుంచి మారేపల్లి రోడ్డుపై గజానికో గుంత
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ -సదాశివపేట

సదాశివపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామం నుంచి మారేపల్లి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. చాలా కాలంగా ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల కారనంగా కనీసం నడవడానికి కూడా వీలులేదు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిందే అని వాహనదారులు వాపోతున్నారు. ఏ చిన్న పనికైనా కొండాపూర్ మండలంలోని కోనాపూర్ మమ్మదాపూర్, గంగారం, తండాలు, మారేపల్లి గ్రామాల ప్రజలు, కార్మికులు ప్రతి దినం సదాశివపేట పట్టణానికి రావాల్సిందే. ఈ రోడ్డుపై ఏర్పడిన గజం లోతు గుంతల నుంచి వాహనాలను నడపడానికి నానా అవస్థలు పడుతున్నారు. మారేపల్లి అనంతసాగర్ గ్రామాల మధ్యలోని బీటీ రోడ్డు నుంచి సదాశివపేటకు పది నిమిషాల్లో చేరుకుంటారు. ఈ రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో దాదాపు గంట సమయం పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం



నేను రోజూ కూలీ పనికి ఈ రోడ్డుపై వెళ్తాను. చాలా కాలంగా ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ఇబ్బంది పడుతున్నాం. గజం లోతు గుంతల్లో నుంచి ద్విచక్ర వాహనం నడపడానికి అవస్థలు పడున్నా. రోడ్డు బాగుంటే పది నిమిషాల్లో సదాశిపేటకు చేరుకుంటా. ప్రస్తుతం గంట సమయం పడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– చందర్, సీతరాంకుంట తండా

ప్రతిపాదనలు పంపాం

సిద్దాపూర్ మారేపల్లి మధ్యన నిర్మించిన రోడ్డు పాడైన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రోడ్డును బాగు చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే రోడ్డును బాగు చేస్తాం.

– దీపక్ కుమార్, డీఈ



జోగిపేట ఆసుపత్రిలో కేసీఆర్ కిట్, పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జోగిపేట



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం హెల్త్ డే సందర్భంగా జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కేసీఆర్ కిట్, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా రోగులతో, బాలింతలతో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందుతున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలను ఖర్చు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ రమేష్ , ఆర్ ఎం ఓ డాక్టర్ అనూష, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, గాజుల అనిల్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్టాపనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండల కేంద్రమైన కల్హేర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం గుడి, నిజాంపేట మండలం లోని బాచేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్టాపన మరియు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ రమావత్ రాం సింగ్,మండల ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు సంగారెడ్డి, గంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ వీర్ శెట్టి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అంజి రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నారయణ రావు, ఎంపిటిసి సంఘువ మార్డి గ్రామ అధ్యక్షుడు చెన్నారెడ్డి, కిషన్ పంతులు బాలమ్మ రఘువీర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ మురళీమోహకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



'నూతన హెరిటో సెక్ట్రిక్ ట్రయాజోల్, ఇండోల్ డెరివేటివ్ ల సంశ్లేషణ, వాటి జీవసంబంధ కార్యకలాపాల మూల్యాంకం' అనే అంశంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి గంపా మురళీమోహన్‌ను డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నారాయణరెడ్డి బుధ వారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.నూతన హెటెరోసెక్ట్రిక్ సమ్మేళనాల సంశ్లేషణ, వాటి జీవసంబంధ కార్యకలాపాల మూల్యా ంకనం, ఈ పరిశోధన ప్రధాన లక్ష్యమన్నారు. కొత్త బహుళ భాగం (మల్టీకం పొనెంట్) ప్రతిచర్యలు అభివృద్ధి చేయడంతో పాటు ఆమోదయోగ్యమైన ప్రతిచర్య విధానాన్ని ప్రతిపాదించినట్టు తెలిపారు.మురళీమోహన్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె. నగేష, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.



గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు అందజేత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గర్భిణీలకు న్యూట్రీషన్లు కిట్‌లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు మాట్లాడుతూ.. న్యూట్రీషన్ కిట్‌లు అందజేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికి ఎమ్మెల్యే జిఎంఆర్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన తుడం లక్ష్మి నర్సయ్య జయమ్మ దంపతుల కూతురు వివాహ విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి తన కుమారుడు యువ నాయకులు గూడెం విక్రంరెడ్డి ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ గ్రామ నాయకుల చేతులమీదుగా సాయం అంద జేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు జంగిటి మల్లేష్, జన రల్ సెక్రెటరీ తుడుం కాంతారావు, యూత్ ప్రెసిడెంట్ పోచయ్య, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండగల వెంకటేష్, కృథం బాల్ రెడ్డి, నాగులు, గుండగల రాజు, రాహుల మహేష్, హేమంత్‌రెడ్డి, రాజు, నర్సింగరావు, గోపాల్, పాల్గొన్నారు.



ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

ఓటర్ నమోదు పక్రియను వేగవంతం చేయాలని అమీన్‌పూర్ తహసిల్దార్ దశరథ్ సంబంధిత అధికాలకు సూచించారు. బుధవారం అమీన్‌పూర్ తహసిల్దార్ కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్లు మరియు బిఎ ల్వోలు, రెవిన్యూ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషనర్ సూచనల మేరకు ప్రతీ ఒక్కరు తమ విధులను నిర్వహించాలని.. ఒకవేళ విధులు నిర్వహించకపోతే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ పరిధిలోని మున్సిపాల్టీలో పనిచేస్తున్న సిబ్బంది పూర్తిస్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. అదేవిధంగా అమీన్‌పూర్ మండల రూరల్ ప్రాంతంలోని గ్రామాల్లోని సిబ్బంది చాలా జాగ్రత్తగా పని చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీఎల్వోలు, సూపర్వైజర్లు పని విషయంలో అల సత్వం వహించొద్దని కోరారు. ఎన్నికల కమిషనర్ ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను ఉపయోగించాలని కోరారు. వారి పనితీరుపై ఎప్పుడైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు పిలిచే అవకాశం ఉంటుంది కావున వారికి పూర్తిస్థాయిలో సమాధానం చెప్పే విధంగా పనితీరు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, సూపర్వైజర్లు, బిఎల్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నీట్ ఫలితాల్లో సత్తా చాటిన రాయల్ కాలేజ్ విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ, నీట్ ఫలితాల్లో సత్తా చాటారు. నీట్ ఫలితాల్లో మంచి మార్కులు సంపా దించుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృపానిధి మాట్లాడుతూ.. రాయల్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి నీట్-2023 జాతీయ స్థాయిలో ఐదు స్థానాలు కైవసం చేసుకోవడం ఎంతో గర్వకారణంగా ఉన్నదన్నారు. జాతీయ స్థాయిలో 510 మార్కులు స్కోర్ చేసిన విద్యార్థిని జన్నత్ జావిద, ఎంబిబిఎస్, ఎంబీబీఎస్, బీడీఎస్‌లో మహవీష్, సిద్దికి 413, కె అరవింద్ 383, ముస్కాన్ జహాన్, 321, ప్రసన్న లక్ష్మి 302తో సత్తా చాటారని.. వారిని అభినందించారు. నీట్ లో మంచి ఫలితాలు సాధించడంలో కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

పత్తి వైపే రైతులు..

- తగ్గిన పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం
- కమర్షియల్ పంటల వైపే రైతుల దృష్టి
- 40 వేల ఎకరాల సాధారణ సాగు లక్ష్యం
- 25 నుంచి 27 వేల ఎకరాల్లో పత్తి సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా
- సబ్సిడీ విత్తనాలకు మంగళం?
- పొడి మట్టిలోనే విత్తనాలు విత్తుతున్న రైతులు
- అవగాహన కల్పించని వ్యవసాయ విస్తరణ అధికారులు



వానాకాలం సాగుకు రైతన్నలు సన్నద్ధమవుతున్నారు. జూన్ నెలలో పంట సాగుకు అనుకూలంగా భూమిని చదును చేసుకుని విత్తనాలు విత్తుతున్నారు. ప్రతీ సంవత్సరం అతివృష్టి, అనావృష్టితో అల్లాడిపోతున్న రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాలతో కొంత ఊరట కలిగిస్తున్నప్పటికీ, ప్రతి సంవత్సరం పంట పెట్టుబడి ఖర్చులు పెరుగుతూ వస్తున్నాయి. అయినా వర్షాధారం కింద ఈ ప్రాంతంలో ప్రజలు ప్రతీయేడు అనేక రకాల పంటల సాగు చేయడం ఆనవాయితీగా మారింది. ఈ మధ్యకాలంలో ప్రధానంగా వ్యవసాయంలో వాణిజ్యపరంగా మంచి డిమాండ్ ఉన్న పత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తూ వస్తున్నారు. ఈసారి పదును వర్షాలు కురవకుండానే రైతన్నలు పొడి మట్టిలోనే పత్తి విత్తనాలు విత్తుతున్నారు. మరి కొందరు రైతులు తొలకరి వర్షాలు కురిసినప్పటికీ భూమిలో అధికశాతం పదును కోసం విత్తనాలు విత్తేందుకు వేచి చూస్తున్నారు.

నవతెలంగాణ-ఝరాసంగం

దుక్కులు మేలని రైతుల నమ్మకం..

మండల వ్యాప్తంగా సాధారణ సాగు భూమి 40 వేల ఎకరాల్లో విస్తీర్ణం ఉంది. అయితే రైతులు వేసవిలో దుక్కి దున్నడంతో భూమి లోపల నిద్రావస్థలో ఉన్న లద్దె పురుగులు చనిపోతాయి. దుక్కు లతో బయటపడిన పురుగులను పక్షులు తినడంతో పూర్తిస్థాయిలో భూమికి మంచి జరుగుతుందని రైతుల ప్రగాఢ నమ్మకం. అంతేకా కుండా వేసవి దుకుల ఏటవాలుగా చేయడం వల్ల వర్షం కురిస్తే నీరంత కూడా సేద్యపు సాళ్ళల్లో ఇంకడంతో పాటు భూమి కూడా గుళ్ళబారుతుందని భావిస్తారు. ఇదే సమయం లోనే సేద్యలతోపాటు పొలానికి అవసరమైన సేంద్రియ ఎరువులను కూడా చల్లి విత్తనం వేసేందుకు రైతులు సిద్ధం చేస్తున్నారు.

అత్యధికంగా పత్తి.. తగ్గిన పప్పు ధాన్యాల సాగు

ప్రధానంగా ఖరీఫ్‌లో వర్షాధారంగా గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి పత్తి పంటను నమ్ముకుని అన్నదాతలు ముందుకు వెళ్తున్నారు. మొక్కజొన్న తోపాటు కంది, సోయా లాంటి పంటలు సాగు చేస్తున్న అధిక మొత్తంలో పత్తి పంట సాగు చేస్తుం టారు. మండలంలో ప్రస్తుత ఖరీఫ్‌కు 25 వేల నుంచి 27 వేల ఎకరాలల్లో పత్తి పంట సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. సకాలంలో వర్షాలు కురిస్తే పత్తి, సోయా సాగు మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. ఈ నెలాఖరులోపు సబ్సిడీ సోయా, మిగతా విత్తనాలు రానున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం రైతుల నుండి సోయా విత్తనాలకు మంచి డిమాండ్ ఉన్న సబ్సిడీపై ఇవ్వలేకపోయారు. దీంతో కొంత మంది రైతులు సబ్సిడీ విత్తనాలు కాకుండా బయట మార్కెట్లో కూడా కొనుగోలు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సాగుకు సబ్సిడీపై విత్తనాలు ఇస్తారా లేదా అన్నది ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే. వాణిజ్యపరంగా పత్తి పంటకు మంచి డిమాండు పెరగడంతో మండలంలో అత్యధికంగా పత్తి పంటను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ప్రతి పంటను రైతులు పెంచుతూ వస్తున్నారు తప్ప తగ్గించే ప్రయత్నాలు కనిపించడం లేదు. దీంతో పప్పు ధాన్యాల సాగు అనేది నానాటికి తగ్గుతూ వస్తుండడం గమనార్హం.

అందుబాటులో రసాయన ఎరువులు	
డిఎపి	2250 మెట్రిక్ టన్నులు
యూరియా	1550 మెట్రిక్ టన్నులు
కాంప్లెక్స్	2060 మెట్రిక్ టన్నులు

పొడి మట్టిలోనే విత్తుతున్నారు..

తొలకరి చినుకులకు పత్తి విత్తనాలను విత్తెందుకు రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే దాదాపు మండల వ్యాప్తంగా 15 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను విత్తినట్లు సమాచారం. పొడి మట్టిలో విత్తనాలు విత్తడం ద్వారా మొలకలు పైకి లేవకుండా భూమి లోనే కుళ్లిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్న అది ఆచరణలో ఏమాత్రం నోచుకోవడం లేదు. క్లస్టర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నట్లు తెలుస్తోంది. బోరుబావుల కింద సాగు చేసే రైతులు జూన్ మొదటి వారం నుంచే సన్నద్ధమయ్యారు. వర్షాధారం కింద రైతులు జూన్ రెండో వారం చివరి నుంచి పత్తి పంట సాగుకు అనుకూలమైన పరిస్థితి అని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఒకవేళ ఏదైనా ఆలస్యమైనా జూలై 15వ తేదీ లోపు సాగు చేసుకు నేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉంటాయని తెలుపుతున్నారు. ఈ లోపు రైతులు ఏరువులతో సహా పూర్తి చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఈసారైనా రైతులు పండించే పంటలకు మంచి దిగుబడులు రావాలని, మంచి మద్దతు ధర పలకాలని ఆశిద్దాం.

ఈయేడు వానాకాలం విస్తీర్ణం అంచనా..	
పంట	విస్తీర్ణం (ఎకరాల్లో)
పత్తి	27,000
సోయా	5,500
కంది	2,500
చెరుకు	2,500
మినుములు	1,000
ఇతర పంటలు	1,500
మొత్తం సాగు విస్తీర్ణం	**40 వేల ఎకరాలు**

తగ్గుతున్న పప్పు ధాన్యాల సాగు



గత సంవత్సరం పత్తి పంట సాగు విస్తీర్ణం గణాంకాలు పరిశీలిస్తే ప్రస్తుత ఖరీఫ్ పత్తి పంట సాగు పెరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఎందుకంటే వాణిజ్యపరంగా పత్తి పంటకు మద్దతు ధర అనేది పెరుగుతూ వస్తోంది. పప్పు ధాన్యాలు కంది, పెసర, మినుము సాగు ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గిన స్థానంలో సోయా పంట సాగు పెరిగే అవకాశాలున్నాయి. సబ్సిడీపై విత్తనాలు సంబంధించి ఇంకా ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు.

-వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి

కార్పొరేటకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు

నవతెలంగాణ-సంగారెడ్డి



బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతీ ఒక్కరు కృషి చేస్తున్నారని, ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం పయని స్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో బుధవారం పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్స్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన షార్ట్ ఫిలింను, పాటను సభలో ప్రదర్శించారు.జిల్లావైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ గాయత్రీ దేవి వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర, జిల్లా పురోగతిని తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న వైద్య సదుపాయాలు, తెలంగాణ వచ్చిన తరువాత జిల్లాలో సమకూరిన సౌకర్యాలను, సాధించిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ.. జిల్లాలో తెలంగాణ ఏర్పాటు తర్వాత వైద్య సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయన్నారు. వ్యాధి నిరోధక టీకాలు ఒకప్పుడు 72 శాతం మాత్రమే ఉండేదని, ఇప్పుడు వందకు వంద శాతం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 49 శాతం నుండి 87 శాతానికి పెరిగాయన్నారు. కెసిఆర్ కిట్, వైద్యుల కృషితో 87 శాతం ప్రసవాలతో జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. తల్లి బిడ్డలకు పోషకహార లోపం ఉండకూడదని, రెండు విడతలుగా కడుపులో బిడ్డ ఉన్నప్పుడే న్యూట్రిషన్ కిట్ ఇస్తున్నట్లు తెలి పారు. మగ పిల్లవాడు పుడితే 12వేలు, ఆడపిల్ల పుడితే 13 వేల రూపాయలు దశలవారీగా ఇస్తున్నారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా ఎక్కువ కంటి పరీక్షలు చేసిన జిల్లా గా నిలిచిందన్నారు. జిల్లాలో 510 కోట్లతో ప్రభు త్వం మెడికల్ కళాశాలను, 42 కోట్లతో నర్సింగ్ కళాశా లను ఏర్పాటు చేసిందన్నారు. గతంలో 780 బెడ్స్ ఉంటే ఇప్పుడు 1530 ఉన్నాయన్నారు. 600 పడకలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ.70 కోట్లు మంజూ రైనట్లు తెలి పారు. సుమారు రూ.702 కోట్లతో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటుకు దీటుగా ఉండేలా తీర్చిది ద్దారని, ఒకప్పుడు జిల్లాలో 22 మంది స్పెషలిస్టులు ఉంటే ఇప్పుడు 153 మంది ఉన్నారని వెల్లడించారు. నర్సింగ్ సిబ్బంది 81 నుండి 131 కి పెరిగిందన్నారు. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణను అన్ని రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్య మంత్రి దన్నారు. అనంతరం లాంచనంగా న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభించి, గర్భిణలకు అందజేశారు. ఆశాలకు, ఏఎన్ఎం లకు, స్టాఫ్ నర్స్‌లకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఏఎన్ఎంలు, ఆశాలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు,ఫార్మసిస్ట్ , ల్యాబ్ టెక్నీషియన్‌లకు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారికి, డ్రగ్ సేఫ్టీ అధికారిని మెమోంటో, ప్రశంసా పత్రంతో సన్మానిం చారు. కార్యక్రమానికి ముందు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ గాయత్రి దేవి, జిజిహెచ్ సూపరిడెంట్ డాక్టర్ అనిల్, మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, ఆర్డిఓ రవీందర్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్, ఎంపీపీ లు,జడ్పిటిసి , ఎంపీటీసీలు, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అంగన్వాడి వర్కర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పీఎఫ్ సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కార్మికుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని.. ఇది సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ అన్నారు. జహీరాబాద్ మున్సిపాల్టీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్ సమస్య పరిష్కరించాలని, మే నెల జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు బుధవారం విధులు బహిష్కరించి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. ప్రతినెలా పిఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నా.. కార్మికులు డబ్బులు తీసుకోవాలన్నా, లోన్ తీసుకోవాలన్నా వీలులేకుండా పోతున్నదన్నారు. వీటికి సంబంధించిన టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని.. డబ్బులు ఇప్పించాలని అనేకమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. స్పందించిన అధికారులు పీఎఫ్ కార్యాలయం నుంచి కన్సల్టెంట్‌ను పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సీఐటీయూ నాయకులు యశోదమ్మ, కామయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ కల్యాణ మండపాల్లో బుధవారం జరిగిన పలు వివాహాది శుభకార్యాల్లో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జహీరాబాద్ పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఝరాసంగం మండలం పోట్‌పల్లి గ్రామం యస్.నాగిశెట్టి కుమారుడి వివాహానికి, జహీరాబాద్ మండలం ఆనెకుంట గ్రామంలో జరిగిన జి.శరణప్ప కుమారుడి వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,మాజీ సర్పంచ్ శంకర్, మహ్మద్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున్, చంద్రశేఖర్, నబిసాబ్, సంజీవ్, చెంగల్ జైపాల్, రవి, షాహిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ గావిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో సొంత నిధులతో జీర్ణోద్దారణ చేసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన అర్చకులు నర్సింహాచారి అధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బండ్లగూడ పరిధిలో ఇప్పటివరకు ఐదు ఆలయా లను నిర్మించినట్టు తెలిపారు. భవిష్యత్తులోనూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు గూడెం మధు సూదన్ రెడ్డి, నగేష్ యాదవ్, శ్రీధరాచారి, గోపాల్, కాంతా రావు, విజయ్, సురేష్, చంద్రశేఖర్, పద్మ,గోరీ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్‌లో బీరప్ప ఆలయానికి భూమిపూజ..

మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, మాజీ సర్పంచ్ బూరిగారి వెంకట్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ లు శ్రీశైలం, అంజిరెడ్డి, ఉప సర్పంచ్ శోభ కృష్ణ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు డివిజన్ పరిధిలో శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి భూమి పూజ..

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు, సకల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధన చేస్తున్నారన్నారు. ఆటల ద్వారా మానసిక పెరుగుదల, శరీర ధారుడ్యానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. సర్పంచ్ భాగ్యవతి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేరిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత చదువులు చదివిన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థునలు చేర్పించాల న్నారు. మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత తరగతులకు వెళ్లిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని కొనియా డారు. అనంతరం ఒకటో తరగతిలో చేరుకున్న విద్యార్థుల తో కలిసి అధికారులు నాయకులు ఉపాధ్యాయులు ప్రత్యేక ంగా అక్షరాభ్యాసాన్ని చేయించారు. మొదటిసారి విచ్చేసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్, మండల విద్య అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ వెంకటేశం, సెకేరత అధి కారి అనురాధ, ఎంఈఓ భీమ్‌సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రుక్మిణి, ఎస్ఎంసి చైర్మన్ మల్లేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు?

- సదాశివపేట మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీలు, సర్పంచుల ఆగ్రహం

నవతెలంగాణ-సదాశివపేట



ప్రజా సమస్యలు పరిష్కరించని సర్వసభ్య సమావేశాలెందుకని సదాశివపేట మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ తొంట యాదమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు మాట్లాడుతూ.. గత సమావేశాల్లో తాము అధికారులకు తెలిపిన సమస్యలను పరిష్కరించనప్పుడు.. మళ్లీ సమావేశాలు నిర్వహించడం ఎందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం లేదని కొల్కూర్ సర్పంచ్ భూపాల్ రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లో కరెంటు కోతలు విధిస్తున్నారని, తాగునీటి సమస్య ఎక్కువైందని, రోడ్లు గుంతల మయంగా మారాయని ఎంపీటీసీలు, సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మూడు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదని ఆరూరు గ్రామ సర్పంచ్ నాయికోటి మధు తెలిపారు. పిసిబి అధికారులు స్థానికంగా ఉన్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులకు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీటీసీలు, సర్పంచులు తెలిపిన సమస్యలను మండల అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గడీల శ్రీదేవి రామ్‌రెడ్డి, ఎంపీడీవో పూజ, ఆయా శాఖ మండల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

మెదక్

గురువారం 15 జూన్ 2023



శేరిపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-నార్సింగి : నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణిల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం కాగా, పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించామని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత భోజనం, పుస్తకాలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, మాధవి, రాజు, యాదగిరి, శ్రీధర్, జయంతి, రాజు, సి.ఆర్.పి శాంతి కుమార్, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి రమేష్, ఎస్.ఎం.సి చైర్మన్లు జంగం స్వామి, చెప్యాల రమేష్ గ్రామస్తులు అరుణ్ యాదవ్, బైరం బాబు తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

- నకిలీ విత్తనాలను అమ్మితే క్రిమినల్ కేసులు తప్పవు
- మండల వ్యవసాయాధికారి లావణ్య



నవ తెలంగాణ-నర్సాపూర్

నకిలీ విత్తనాలను అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయధికారి లావణ్య హెచ్చరించారు. శివ్వంపేటలో ఎరువుల, విత్తనాల దుకాణాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఎఓ లావణ్య మాట్లాడుతూ దుకాణదారులు ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్మినా చర్యలు తప్పవన్నారు. రైతులు తీసుకునే విత్తనాలకు, పురుగుల మందులు, ఎరువులకు తప్పకుండ రసీదులు ఇవ్వాలని ఆమె దుకాణదారులకు సూచించారు.

ఎంపీఓ కృష్ణ మోహన్ డిప్యూటేషన్‌పై బదిలీ

సమయపాలన పాటించని
ఎంపిఓ కథనానికి స్పందన



నవతెలంగాణ-చిలిపిచేడ్

ఎంపీవో కృష్ణమోహన్ విధుల పట్ల సమయపాలన పాటించడం లేదని ఈ నెల 2వ తేదిన 'నవతెలంగాణ పత్రిక'లో ప్రచురితమైన సమయపాలన పాటించని ఎంపిఓ అనే కథనానికి స్పందన లభించింది. బుధవారం పై అధికారులు సమగ్ర విచారణ జరిపి కృష్ణమోహన్‌పై చర్యలు తీసుకున్నామని డిఎల్పిఓ యాదయ్య తెలిపారు. రేగోడు మండలానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేసినట్లు డీఎల్పీఓ యాదయ్య 'నవతెలంగాణ'కు తెలిపారు. రేగోడులో ఎంపీఓగా పనిచేస్తున్న ఎంపీఓను చిలిపిచెడు మండలానికి ఎంపీఓగా పంపిస్తున్నట్లు తెలిపారు.

బిజిలిపూర్‌లో సర్వదేవతా విగ్రహప్రతిష్ట మహోత్సవాలు

ముఖ్యఅతిథులుగా విచ్చేసిన
ఎమ్మెల్యే మదన్ రెడ్డి
ప్రత్యేక పూజలలో పాల్గొన్న
ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవతెలంగాణ-నర్సాపూర్

మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సర్వదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం ఉదయం ఒకే ముహూర్తనికి 23 దేవాలయాలలో వేదపండితులు శాస్త్రుల అయోధ్యరామశర్మ ఆధ్వర్యంలోని వేదపండితుల మంత్రోచ్చరణలతో గ్రామపెద్దల సమక్షంలో ఘనంగా సాగాయి. విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు రమణగౌడ్, రైతు సమన్వయసమితి జిల్లా సభ్యులు రవి నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఊరంతా ఒక పండగ వాతావరణంలో, అత్యంత భక్తిశ్రద్ధలతో బిజిలిపూర్ గ్రామంలో సర్వదేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సర్వదేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలకు ఆహ్వానించిన ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామపెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, రైతుసమన్వయసమితి జిల్లా సభ్యులు రవి నాయక్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, దాతలు, ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు అక్షయ పాత్ర ద్వారా భోజనం సరఫరా చేస్తున్నారు. మండల బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు మైలారం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, పార్టీ నాయకుడు ఆకుల మల్లేష్ గౌడ్‌లు భోజన నాణ్యతను పరిశీలించి, నాణ్యతపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పాఠశాలను పరిశీలించి పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని హామీనిచ్చారు.

బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థిని మృతి పట్ల సంతాపం



విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

నవతెలంగాణ- చేగుంట

బాసర ట్రిబుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని శ్రావణి మృతి పట్ల బీఎస్పీ చేగుంట మండల పార్టీ అధ్యక్షులు టప్ప భానుచందర్ బుధవారం సంతాపం తెలిపారు. చేగుంటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, శ్రావణి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ భూతాన్ని అధికారులు అరికట్టడంలో విఫలమయ్యారని, కొందరు ప్రొఫెసర్లు సైతం శ్రావణిని భయభ్రాంతులకు గురి చేయడం వలన ఆమె మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు శ్రావణి తండ్రి వీరయ్య ఫిర్యాదు ఇచ్చినా పోలీసులు పట్టించుకోవడంలేదన్నారు. ట్రిబుల్ ఐ ఐటీలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. విద్యాశాఖ మంత్రి వెంటనే యూనివర్సిటీని సందర్శించాలని, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రావణి మృతికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రేగోడు ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాసం

నవతెలంగాణ-రేగోడు : మండల కేంద్రమైన రేగోడులోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అంజిబాబు మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన కావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల చైర్మన్ బస్వరాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు అనన్య సామాన్యం

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవ తెలంగాణ మెదక్ టౌన్

వైద్య సిబ్బంది సేవలు అనన్య సామాన్యం, వెలకట్టలేనివని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక మాయా గార్డెన్ లో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభిస్తూ 20 మంది గర్భిణులకు అందజేశారు. ఏయెన్ ఏంలు క్షేత్ర స్థాయిలో రోగుల బిపిని పరీక్షించుటకు డిజిటల్ బిపి మిషన్లను అందజేశారు. ఏయెన్ఎం, ఆశ కార్యకర్తలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సాధించిన ప్రగతి పై కరపత్రాలను ఆవిష్కరించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు లు అహర్నిశలు శ్రమిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేయడం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మాడల్ గా నిలిచిందని అన్నారు. బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన నలుగురు ఆయుష్ డాక్టర్లకు సర్టిఫికెట్ లు ప్రదానం చేయడంతో పాటు, వైద్య రంగంలో ఉత్తమ సేవలందించిన వైద్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులకు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, డిఎమ్ అండ్ హెచ్ ఓ చందు నాయక్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, డా. శివదయాళ్, చంద్రశేఖర్, నవీన్, పి హెచ్ సి వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో రామాయంపేట రజక బస్తీ

- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- అందని మిషన్ భగీరథ నీరు
- పట్టించుకోని పాలకులు, అధికారులు







నవతెలంగాణ - రామాయంపేట

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి చెందిందని ప్రభుత్వం ఓవైపు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తోంది. ప్రజల మౌలిక వసతులు మాత్రం పరిష్కారం కాలేదు. రామాయంపేటలోని రజక బస్తీలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. గ్రామపంచాయతీగా ఉన్న రామాయంపేట మున్సిపాలిటీగా చేస్తే పెద్ద ఎత్తున నిధులు వచ్చి, అభివృద్ధి జరుగుతుందని పాలకులు గొప్పలు చెప్పారు. అందుకు అనుగుణంగా రామాయంపేటలో మౌలిక వసతుల కోసం కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తున్నామని మంత్రులు, ఎమ్మెల్యే, స్థానిక పాలకవర్గం ఉపన్యాసాలు దంచి కొట్టారు. రామాయంపేట గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి ఐదేళ్లు అవుతున్నా పట్టణంలోని చాలా వీధుల్లో పల్లె వాసన పోలేదు. మున్సిపాలిటీగా మారిందని ఇంటి పన్నులు ఇతర టాక్స్‌లు విపరీతంగా పెంచేసిన అధికారులు, పాలకులు సమస్యలు పరిష్కరించడంలో, మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. అందుకు ఉదాహరణ రామాయంపేట పట్టణంలోని రజక బస్తీ.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

రామాయంపేట పట్టణంలోని రజక బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. టియుఎఫ్ఐడిసి ద్వారా కోట్ల రూపాయలు రామయంపేట మున్సిపాలిటీకి మంజూరు అయ్యాయని పాలకులు ప్రకటించడంతో, తమ బస్తీలో మౌలిక వసతులు ఏర్పడతాయని ఆశించిన స్థానికులకు నిరాశే ఎదురైంది. ఒకటి రెండు మురికి కాల్వల నిర్మాణం చేపట్టినా, ఇరుకు సందుల్లో వాటిని ఓపెన్‌గా వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో డ్రైనేజీలపై అరుగుల నిర్మాణం ఉండేది. దీంతో మురికి కాలువలో పడిపోయే ప్రమాదాలు తక్కువగా ఉండేది. పాడుబడ్డ పాత డ్రైనేజీలను కూల్చి, నూతనంగా నిర్మాణం చేపట్టి దానిపైన స్లాబ్ వేయడం మాత్రం మరిచారు. దీంతో మురికి కాల్వలు ఓపెన్‌గా ఉండడంతో స్థానికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఓ వృద్ధురాలు డ్రైనేజీలో పడిపోయి కాలు విరిగిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా చాలా వరకు పాత డ్రైనేజీ సిస్టం ఉండడంతో ఈగలు, దోమలతో, గుంతలు పడ్డ సిసి రోడ్లతో నానా అవస్థలు పడుతున్నారు.

అందని మిషన్ భగీరథ నీరు

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నామని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తుంటే, రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రజక బస్తీలో మాత్రం మిషన్ భగీరథ నీరు అంతంతమాత్రంగానే అందుతుంది. కొన్ని నల్లాలకు చుక్క నీరు కూడా రావడం లేదు.అధికారులకు, స్థానిక కౌన్సిలర్ కు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. ఎంతో సాధించామని రామాయంపేట పట్టణంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న పాలకులు, ఉత్సవాలు నిర్వహించడంలో చూపుతున్న శ్రద్ధ, సమస్యలు పరిష్కరించడంలో చూపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

మురికి కాల్వలో పడి కాలు విరిగింది



బయటకు వెళ్లి ఇంట్లోకి వచ్చేటప్పుడు మురికి కాల్వ దాటే సమయంలో అందులో పడిపోయాను. దీంతో నా కాలు విరిగింది. ఈ వయసులో కాలు విరగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న. నెలలు గడుస్తున్న ఇంకా కోలుకోలేదు. తన పరిస్థితిని పరిశీలించి ఆదుకోవాలి.

\- ఎర్రోల్ల కిష్టవ్వ

సమస్యలు తీర్చాలి



మా బస్తీలో మురికి కాల్వల సమస్య తీవ్రంగా ఉంది. కొన్నిచోట్ల పాత మురికి కాల్వలు ఉంటే, మరికొన్ని చోట్ల కాల్వ నిర్మాణం చేసి పైన స్లాబ్ వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. పాత సిసి రోడ్లు గుంతల మయంగా మారాయి. పాలకులు అధికారులు స్పందించి తమ బస్తీలో పూర్తిస్థాయిలో మురికి కాలువల నిర్మాణం చేపట్టాలి. అవసరమైన చోట సిసి రోడ్లు నిర్మించాలి.

\- మ్యాతరి లింగం

భగీరథ నల్లా నీళ్లు రావట్లేదు



ఇంటింటికి భగీరథ నల్లా నీటి కనెక్షన్ ఇచ్చారు. నల్లాలలో నీళ్లు మాత్రం రావడం లేదు. మా ఇంటికి చుక్క నీరు కూడా రాలేదు. కౌన్సిలర్ కు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలి.

\- శ్రీనివాస్

ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం
- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రాథమిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని సారించారని ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్ది మంచి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్యా ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గర్భిణులకు, పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ మహిళలకు న్యూట్రీషన్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని ఆరోగ్య తెలంగాణాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్‌కు దీటుగా తయారు చేసి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే న్యూట్రీషన్ కిట్స్‌లను అందజేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఏర్పడిందన్నారు. దాంతో ప్రభుత్వ ఆసుపత్రులలోనే అధికంగా డెలివరీలు పెరిగాయని సూచించారు. కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్‌లను అందిచడమే కాకుండా బాలింతలను అమ్మవోడి ద్వార ప్రభుత్వ వాహనంలోనే ఇంటి వద్ద వదిలి వస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, మనోహరాబాద్ ఎంపీటీసి పొట్వోల్ల లతావెంకట్‌గౌడ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, నాయకులు దుర్గారెడ్డి, ఆసుపత్రి సూపరెంటెండెంట్ అమర్‌సింగ్, డాక్టర్ బాల్‌నర్సయ్య, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, బండి నరెందర్‌గౌడ్, మహెందర్‌గౌడ్, సాయిరాంగౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం


- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వాసుపత్రుల్లో సైతం కార్పొరేట్ వైద్యం లభిస్తుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో వైద్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆధునిక పద్దతులతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందుతున్నాయన్నారు. నాడు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు తక్కువగా జరిగేవని, నేడు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయన్నారు.. ఇందుకు తోడు కెసిఆర్ కిట్ వస్తుండగ ఆడపిల్ల పుడితే రూ.13 వేలు మగ పిల్లవాడు పుడితే రూ.12వేలు ప్రభుత్వం కానుక ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు .అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుండగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సిబ్బందికి ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించిన వైద్యులకు సిబ్బందికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌ల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెమోంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయనిర్మల, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, రమణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పంబళ్ల బిక్షపతి, కుమ్మరి నాగేష్ ,ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వైద్యారోగ్య దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, జప్తి శివునూర్ గ్రామ సర్పంచ్ షేక్ షరీఫ్, నార్సింగి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబులు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సాయికిరణ్, కరుణశ్రీలు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా మార్పులు వచ్చాయనీ, రాష్ట్ర అవతరణ తదనంతరం సీఎం కేసీఆర్ వైద్యశాఖను ప్రక్షాళన చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేశారని, అనేక రకాల ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వైద్య విద్య అభ్యసించడం ఒకప్పుడు పేదవారికి కల అని, మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి అందరికీ వైద్య విద్య అందేలా చేశారన్నారు. కేసీఆర్ కిట్, అమ్మ ఒడి వంటి పథకాలు ప్రవేశపెట్టారని, పల్లె దవాఖాన, బస్తీ దవాఖానా లు ఏర్పాటు చేసి, ఉచితంగా రోగనిర్ధారణ పరీక్షల కొరకు తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రాలు ఏర్పాటు చేసి, వైద్యాన్ని పేదలకు మరింత చేరువ చేశారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంతో కళ్ళ సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరిగిందన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే భయపడే జనం పేద-ధనిక భేదాలు లేకుండా, నేడు వైద్యానికి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారన్నారు. నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమం ముగిసిన అనంతరం ఆసుపత్రి సిబ్బంది దుబ్బాకలో నిర్వహిస్తున్న నియోజకవర్గ వైద్యారోగ్య దినోత్సవ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, జప్తి శివునూర్ గ్రామ సర్పంచ్ షేక్ షరీఫ్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ నాయకుడు ఆకుల మల్లేష్ గౌడ్ తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాయికిరణ్, కరుణశ్రీ, ఎం.ఎల్.హెచ్.పి ప్రసన్న, హెచ్.ఇ.ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ కృష్ణా గౌడ్, ఎస్.ఏ అభినాస్, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన వసంత చంద్రయ్య దంపతుల కూతురు శ్రావణి వివాహానికి. బుధవారం శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ తన వంతు సహాయంగా పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, నాయకులు శ్రీశైలం యాదవ్, పెద్దపులి సతీష్ ఉన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో నివాస గుడిసె దగ్గం

- సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం
- సామాగ్రి దగ్ధం
- ఎస్సీ కమ్యూనిటీ హాలులో బాధితులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నివాస పూరిగుడిసె దగ్ధం కాగా ఇంట్లో ఎవరు లేక పోవడంతో పెద్ద నష్టం తప్పింది. మంటల్లో రెండు లక్షల రూపాయల నగదు బియ్యం, బంగారు ఆభరణాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి . దాంతో సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. నివాస గుడిసె పూర్తిగా కాలిపోవడంతో ఉండడానికి కనీసం నీడలేకుండా పోవడంతో కమ్యూనిటీ హాలులో ఉంచారు. ఈ సంఘటన మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లి పోచయ్యకు పూరి గుడిసె ఉండగా కుటుంబ సభ్యులతో అందులోనే నివాసముంటున్నారు. కాగా బుధవారం ఉదయం పాఠశాలలు ప్రారంభం కావడంతో పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు గుడిసెకు తాళం వేసి వెల్లారు. అంతలోనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కాలిపోయింది. అంతలోనే మంటలకు ఇంట్లో ఉన్న గ్యాస్ సిలెండర్ పేలడంతో పెద్దఎత్తున శబ్దం రావడంతో చుట్టు పక్కల ఉన్న వారు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదర్ గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ద్వార నీటిని తెప్పించి పట్టించినప్పటికి మంటలు అదుపులోకి రాలేదు. దాంతో నర్సాపూర్‌లోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోచయ్య గ్రామంలో ఉన్న చిట్టిని ఎత్తి రెండు లక్షల రూపాయలను ఇంట్లో ఉంచినట్టు తెలిపారు. ఆ రెండు లక్షల రూపాయలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారు ఆభరణాలు కూడా పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఐదు క్వింటాల్ల బియ్యంతో పాటు ఇంట్లో ఉన్న బట్టలు, సామాగ్రి, పూర్తిగా దగ్ధమైనట్టు బాధితుడు వాపోయారు. నివాస గుడిసె దగ్ధం కావడంతో నిలువ నీడ లేకుండా పోవడంతో గ్రామ పంచాయతీ నుంచి స్థానిక కమ్యూనిటీ హాలులో నివాసముంచారు. ఇంట్లో ఎవరు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. నివాస గుడిసె దగ్ధం కావడంతో భారీ నష్టం కలిగింది. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు పోచయ్య కోరుతున్నారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేళిఘనాపూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం నాడు మెదక్ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పద్మా దవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి కరుణ కటాక్షాలు తిమ్మాయిపల్లి గ్రామ ప్రజలపై మెదక్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, అందరికి శుభం కలగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక పథకాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో 25 మందికి పింఛన్ రాలేదని సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే 25 మందికి పింఛన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తిమ్మాయిపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయం కట్టుకోవడం చాలా సంతోషకరమన్నారు. అమ్మవారి దయా కరుణ కటాక్షాలు ఈ గ్రామ ప్రజలపై ఉండాలని రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజా గౌడ్, సర్పంచులు మైపాల్ రెడ్డి, సరితా సాయి గౌడ్, దేవా గౌడ్, పార్టీ నాయకులు బోయిని రాజు శీను నాయక్ మెదక్ పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్. హనుమంత్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి

ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవ తెలంగాణ కొండపాక

రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కలెక్టర్లకు సూచించారు హైదరాబాద్ నుండి డిజిపి అంజనీకుమార్ తో కలిసి రాష్ట్ర ప్రధాన ఎలక్షన్ అదికారి అన్ని జిల్లా కలెక్టర్లు, సిపి, ఎస్ పి అందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలిస్ శ్వేత, డిఆర్ఓ లక్ష్మీ కిరణ్, ఎఓ అబ్దుల్ రహమాన్, డిటి ఎలక్షన్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎలక్షన్ అధికారి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పలు జాబితా అంశాల గురించి అదికారులతో క్లుప్తంగా చర్చించారు. ఎన్నికల ఏర్పాట్ల తీసుకోవాల్సిన చర్యల గూర్చి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ఏర్పాట్లలో రెవెన్యూ, పోలిస్, టీచర్ ల పాత్ర అత్యంత కీలకమైందని, ఓటరు జాబితా సరిచూసుకోవాలన్నారు.

ఎంపీ స్వగృహంలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : చదువుకునేందుకు కాలినడకన పాఠశాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్న పర్శరాంనగర్ గ్రామ విద్యార్థినీల కష్టాలు నేటితో తీరాయి. గత కొద్ది రోజుల క్రితం దుబ్బాక మండలం అచ్చుమాయిపల్లి పరిధిలోని పరశురాంనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మెదక్ ఎంపీ పాల్గొనగా ఈ విషయాన్ని విద్యార్థులు ఎంపీ ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ బడులు ప్రారంభం కావడంతో విద్యార్థుల సమస్యకు చలించిపోయిన మానవతాదృక్పథంతో ఎంపీ తన స్వగ్రామమైన పోతారంలో బుధవారం నలుగురు విద్యార్థినీలకు సొంత ఖర్చులతో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సైకిళ్ళు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థుల పక్షాన మెదక్ ఎంపీకి అచ్చుమాయపల్లి గ్రామ ఉపసర్పంచ్ పర్స దేవరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుపతి, నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యం, ఉపాధ్యక్షుడు రాజు, బూత్ అధ్యక్షుడు సంపతి రాజేందర్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మనోహర్, శ్రీనివాస్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హబ్‌తో యువతకి ఉపాధి

బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు కృషితో ఐటీ హబ్‌ను నిర్మాణం చేసుకోవడం జరిగిందని, దీని మూలంగా యువతకు ఉపాధి లభిస్తుందని బీఆర్ఎస్ నాయకులు రాజనర్సు, రవీందర్ రెడ్డి, సాయిరాం, వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు గురువారం సిద్దిపేటకు రానున్నారని, ఇర్కోడు వద్ద ఏర్పాటు చేసిన స్లాటర్ హౌజును వారు ముందుగా ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం పట్టణంలో వివిధ ప్రాంతంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని, కప్పల కుంటలో మూడు కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఒకటిన్నర ఎకరంలో పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం సిద్దిపేటకు మల్లన్న సాగర్ నుంచి వచ్చే మంచినీటి పంపిణీ వాటర్ రింగ్ మెన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. స్వచ్ఛబడిలో తడి పొడి చెత్త అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తిలకిస్తారని తెలిపారు. అనంతరం సిద్దిపేట శివారులో నిర్మాణమైన ఐటి హబ్ ను ప్రారంభిస్తారని, అక్కడే 10,000 మంది యువతతో బహిరంగ సమావేశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని యువకులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అమర్ నాథ్ రావుకు అవార్డు ప్రధానం చేసిన గవర్నర్



నవ తెలంగాణ-ములుగు

హైదరాబాద్ రాజ్ భవన్ సంస్కృతి హాల్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవంను తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 68 సార్లు రక్తదానం చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములుగు ఉపాధ్యాయులు శ్రీ ఎరవెల్లి అమర్ నాథ్ రావుకి రాష్ట్ర గవర్నర్ తమిలీసై సౌందర్య రాజన్‌చే అవార్డ్ ప్రధానం చేయడం జరిగింది. పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న అమర్‌నాథ రావును అభినందించారు.

కానిస్టేబుల్‌ను సన్మానించిన పోలీస్ కమిషనర్



నవ తెలంగాణ-కొండపాక

ప్రపంచం బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా కుకునూరు పల్లిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శేఖర్‌ను సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత బుధవారం సన్మానించారు. అత్యవసర సమయంలో పలుమార్లు పలువురికి రక్తదానం చేసిన కానిస్టేబుల్ అభినందనీయుడని కమిషనర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ సిద్దిపేట మునిసిపల్ చైర్మన్ డిఎం అండ్ హెచ్ఓ కాశీనాథ్ పాల సాయిరాం పాల్గొన్నారు

విద్యాసాగర్‌ను సన్మానించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు



నవ తెలంగాణ-సిద్దిపేట : తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్రవ్యాప్తంగా 125 మందిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను నియమించగా, సిద్దిపేటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చొప్పదండి విద్యాసాగర్‌కు చోటు లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన విద్యాసాగర్‌ను శాలువా కప్పి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం, వికలాంగుల సెల్ జిల్లా కన్వీనర్ బోల్లవేణి యాదగిరిలు శుభాకాంక్షలు తెలిపారు.

వరదరాజుల స్వామి ఆలయ పనులను పూర్తి చేయాలి



అర్అండ్‌బీ ఈఎన్సీ రవీంద్రర్

నవతెలంగాణ-మర్కుక్

రెండో కంచిగా పిలువబడే వరదరాజ పూర్ గ్రామంలోని వరదరాజుల స్వామి ఆలయ పనులను త్వరగా పూర్తి చేయాలని, అర్ అండ్ బీ ఈఎన్సీ రవీంద్ర అన్నారు. బుధవారం మండలంలోని వర్ధరాజ్ పూర్ గ్రామంలో అత్యంత ప్రసిద్ధి కలిగిన పురాతన దేవాలయం వరదరాజ స్వామి ఆలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసంలోపు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఆలయ గర్భగుడి పనులు రెండు నెలల్లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్, ఎస్సీ వసంత నాయక్, డీఈ బాలప్రసాద్, ఏఈలు శ్రీనివాస్, ధన్ రాజ్, కాంట్రాక్టర్ రవీంద్రర్ తదితరులున్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో రూ. 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైఎస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీ మానస తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో మడలేశ్వర విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించబడ్డ మడలేశ్వర శీతలదేవి విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలో నిర్వహించారు అనంతరం రజక సంఘం కులస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడలేశ్వర శీతల దేవి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకొని మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట కళ్యాణం బోనాల కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి పండుగలతో గ్రామాలలో కొత్త శోభ సంతరించుకుంటుందని ప్రజలను భక్తి పరవశంలో ముంచేందుకు ఈ ఆలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ మడలేశ్వర శీతలాదేవి ఆశీస్సులతో రానున్న రోజుల్లో మెదక్ కోట కిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేయం ఖాయమన్నారు. అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షుడు నసిరుద్దిన్, మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య నాగరాజు, బోయిని చంద్రం, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగుస్వామి, దుర్గయ్య, పరశురాములు, యాదగిరి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-చిన్నకోడూరు

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, ఇబ్రహీంనగర్ నందు ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు ఎంఎ, బీఈడీ, ఎం.ఎస్ సి, బీఈడీ విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మలత తెలిపారు. పూర్తి వివరాల కోసం పాఠశాల ఫోన్ నెం. 9247667614కి సంప్రదించాలని సూచించారు.

ఐటీ టవర్‌తో స్థానికంగానే ఉద్యోగాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కృషితో సిద్దిపేట శివారులోని నాగుల బండ వద్ద రూ.63 కోట్లతో ఐటీ హబ్ నిర్మాణం చేయించారు. గురువారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగాలు అంటే గతంలో బెంగళూరు, అమెరికా దేశం ఇలాంటిని మాత్రమే గుర్తుకు వచ్చేవి. నేడు మహా నగరాల బాటలో, సిద్దిపేటలో స్థానికులకే సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

మంత్రుల చేతుల మీదుగా ఆఫర్ లెటర్లు అందుకోనున్న ఉద్యోగులు

గతంలో ముంబయి, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ లోనే సాఫ్ట్ వేర్ ఉద్యోగాల కోసం యువత అక్కడికి వెళ్ళేది. నేడు మన హైదరాబాద్, మన సిద్దిపేటలోనే ఐటీ ఉపాధి అవకాశాలు యువతకు లభిస్తున్నాయి. 6 వేల మందిలో 750 మంది ఉద్యోగాలను సెలెక్ట్ చేసిన 15 అంతర్జాతీయ కంపెనీలు, మంత్రుల చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను సిద్దిపేట ప్రాంత నూతన సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు ఐటీ టవర్ ప్రారంభిస్తున్న సందర్భంగా అందించనున్నారు. ఇప్పటివరకు అభివృద్ధిలో, ఆకు పచ్చదనంలో, ఆరోగ్యరక్షణలో, అద్భుతమైన పర్యాటకంలో, ఆధ్యాత్మిక చిత్తంలో ఆదర్శం సిద్దిపేట. ఇకపై అంతర్జాతీయ ఐటీ రంగంలోనూ సిద్దిపేట ప్రభంజనం ప్రారంభం కానుంది.

నేడు ఐటి టవర్ ప్రారంభించనున్న మంత్రులు

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులో నిర్మించిన ఐటీ టవర్ నిర్మాణాన్ని గురువారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక యువతకు ఐటి ఉద్యోగాలు అందించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అధునాతన పద్ధతిలో



రూ.63 కోట్లతో చేపట్టిన ఐటీ టవర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఐటీ టవర్ పక్కనే భారీ బహిరంగ సభ ప్రాంగణం పలు గాలరీల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెద్ద మొత్తంలో వాహనాల పార్కింగ్, వాటర్ ప్రూఫ్ టెంట్ తో అందరికీ సరిపడే విధంగా భోజన సదుపాయం ఏర్పాట్లను చేయాలని ఏజెన్సీలకు తెలిపారు. ఐటి టవర్ బయట, లోపల ఎలాంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలన్నారు. చూడగానే అర్థం అయ్యేవిధంగా విధంగా సైన్ బోర్డులు అందంగా కనిపించేటట్టు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. సుడా చైర్మన్ రవిందర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో వాస్తవాలను దాచలేరు

పీసీసీ సభ్యులు పూజల హరికృష్ణ, దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తూ ఇమామ్



నవ తెలంగాణ-సిద్దిపేట

గత తొమ్మిదేళ్లుగా నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తే, అధికారం ఉందనే అహంకారంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని పీసీసీ సభ్యులు పూజల హరికృష్ణ, దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తూ ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఏం మొహం పెట్టుకొని సిద్దిపేటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని లేకపోతే అడ్డుకుంటామని చెప్పడంతో ఉదయం నుంచి పోలీసులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. పోలీసులాగా కాకుండా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలులాగా వ్యవహరించారన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు, రక్షణ లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. శాంతియుతంగా అదుపులోకి తీసుకున్నప్పుడు తాము ఎక్కడ అడ్డు చెప్పలేదని, అయినప్పటికీ దురుసుగా ప్రవర్తిస్తూ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను గాయపరిచారన్నారు. కాంగ్రెస్ అంటేనే అధికార బీఆర్ఎస్‌కు భయం పట్టుకుందన్నారు. ఈ విషయమై పోలీసు ఉన్నత అధికారులతో పాటు, మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిస్తామని అన్నారు. అధికారులు ఆలోచించి వ్యవహరించాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పూజల గోపి, పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, అరవింద్, బబ్బు, నాయకులు పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగం కాదు.. ఊరికో ఉద్యోగం లేదు

మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్

మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికి ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విమర్శించారు. బుధవారం హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో దగా పడ్డ రైతన్న నిరసన వ్యక్తం చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం బేడీలు వేసిందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతుకు అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కనీసం అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు అందించడంలో విఫలం అయిందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అని మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగ మూర్తి, మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్న పేట్ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, గుడాట్ పల్లి సర్పంచ్ బద్దం రాజి రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు చిత్తారి రవి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-చేగుంట : ఫీలింగ్ ద ఫేమస్ క్యాంపస్ వార్షికోత్సవంలో భాగంగా చేగుంట మండలం రెడ్డిపల్లిలో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి ఫీలింగ్స్ స్టేషన్‌ను బుధవారం సర్పంచ్ లక్ష్మీ జ్ఞానేశ్వర్ గౌడ్ ఇండియన్ ఆయిల్ బంకు యజమాని ప్రశాంత్, హైదరాబాద్ డివిజన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రణయ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం వాహనాలకు పెట్రోల్ పోశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాలచంద్రం మాట్లాడుతూ ఫిల్లింగ్ ద ఫేమస్ క్యాంపస్ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ మహాలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ సెలెక్ట్ కావడం సంతోషమన్నారు. ఫిల్లింగ్ స్టేషన్ యజమాని ప్రశాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి మహాలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ కొనసాగుతుందని, నాణ్యమైన ఇందనాన్ని వాహనాలకు అందిస్తున్నారని, ఎటువంటి కల్తీ లేకుండా వాహనదారుల మన్నన పొందుతున్నారన్నారు. ఈ ఫీలింగ్ స్టేషన్‌కు చుట్టుపక్కల గ్రామాల వాహనదారులు, అలాగే జాతీయ రహదారి వాహనాలు ఇక్కడే పెట్రోల్, డీజిల్ పోసుకుంటారని, 24 గంటలు సర్వీస్ అందిస్తున్న ఏకైక మహాలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీలింగ్ స్టేషన్ యజమాని ప్రశాంత్, ఎంపీటీసీ శంభుని రవి, పంచాయతీ కార్యదర్శి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ మెకానిక్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ-ములుగు

మండలంలోని వంటి మామిడిలో మర్కుక్ గ్రామానికి చెందిన బి.మల్లేష్, బి.కర్ణార్‌లు లక్ష్మీ నరసింహ బైక్ మెకానిక్ షాపును ఏర్పాటు చేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొర్స శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రెడ్డి, సాయిని మహేష్, నవీన్, పాపోల్ల రాజు, విద్యాసాగర్, శ్రీకాంత్, లింగ మహేష్, తదితరులున్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మండలం నాగపురి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన జెర్రిపోతుల బాలమణి-నర్సింగరావుల కూతురు చైతన్య వివాహానికి అబ్దుల్ కలాం సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్ ఆధ్వర్యంలో బుధవారం పుస్తె, మట్టెలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తలారి హంసమ్మ, సంస్థ ఉపాధ్యక్షులు గడ్డల మహిపాల్, తలారి నారాయణ, బుచెల్లి కృష్ణ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : తోటి మనిషికి సహాయం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ అన్నారు. మండల పరిధిలోని మాచిన్ పల్లి గ్రామానికి చెందిన శంకరయ్య భూదమ్మ దంపతుల కుమార్తె సుకన్య వివాహానికి బుధవారం మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టంలో ఉన్నవారికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. సాటి మనిషి సహాయం చేయడం ప్రతీ ఒక్కరు అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్కల యాదమ్మ, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పొట్టల భూషణం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి సత్యం,ఇప్ప ప్రభాకర్, నారాయణ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-రాయపోల్ : నిరుపేద ప్రజలను ఆదుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాయపోల్ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలో రామారం గ్రామానికి చెందిన నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని రామారం గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి-అంజయ్య దంపతుల కూతురు రేణుక వివాహానికి ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి సహకారంతో పుస్తె మట్టెలు అందజేశారు. నిరుపేద ప్రజలకు సేవ చేయడం కోసం ప్రజాహిత ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు మాదాసు మురళి, మధు,బిఆర్ఎస్ నాయకులు హనుమంతు, సందీప్ రెడ్డి, స్వామి, సరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన మౌనిక-స్వామిలది నిరుపేద కుటుంబం. అయితే బుధవారం వీరిద్దరి వివాహ కానున్న నేపథ్యంలో విషయం తెలుసుకుని మౌనిక ,స్వామి దంపతులకు నిజాంపేట్ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ పెళ్లి పందిట్లో పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ జెడ్పిటిసికి వధూవరుల కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ తిరుపతి, నర్లాపూర్ ఉపసర్పంచ్ సంజీవ్, దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడోల్ల దేవరాజ్, పోతారెడ్డిపేట రైతు సమన్వయ కమిటీ సభ్యుడు వేల్పుల నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు వేల్పుల సతీష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని బావానందపూర్ గ్రామానికి చెందిన నరిగే ఎల్లవ్వ-నర్సింలుల కూతురు అఖిల వివాహానికి బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ పుస్తె మట్టెలను అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, రూ.10 వేలు, గ్రామ సర్పంచ్ పుట్ట నాగరాజు రూ.10 వేలు, సీనియర్ నాయకులు నర్సింలు రూ.5 వేలు, ఉప్పసర్పంచ్ మహేష్, రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,, పాతూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, శివారు వెంకటాపూర్ ఉప్పసర్పంచ్ రాజు, మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు, నాయకులు రమేష్, రవి, మహేష్, దయాకర్, సాయి కరుణాకర్ ఎగొండ తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట : వివాహానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం మం డలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన మిద్దె రాజు కుమార్ వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం





నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని రసులాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ స్వామి గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యనమల హరీష్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందే విధంగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్తులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం పోలంపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం సామూహిక అక్షరాభ్యాసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక అంగన్వాడి నుంచి ఐదు సంవత్సరాలు దాటిన విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఎన్నెలి నిర్మల సత్యం మాట్లాడుతూ గ్రామంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ, అంగన్వాడి కార్యకర్త మమత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. 1వ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు పలకలు అందించి వారికి అక్షరాభ్యాసం చేయించారు. అదేవిధంగా 2,3,4,5వ తరగతులకు కూడా ప్రైవేట్ పాఠశాలల నుంచి అడ్మిషన్స్ వచ్చాయి. ప్రైవేటు వద్దు ప్రభుత్వమే ముద్దు అనే నినాదంతో వెళ్తున్నామని ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలత వెంకటమ్మ, లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శిరీష పాల్గొన్నారు.

పల్లె దవాఖానాకు భూమి పూజ



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో బుధవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాజార్షి షా, డిఎంహెచ్ఓ సహకారాలతో గ్రామంలో పల్లె దవాఖానాకు సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ పల్లె దవాఖానాను త్వరలో పూర్తిచేసుకుని ప్రజలకు మరింత సేవలు సౌకర్యాలను అందిస్తామన్నారు. ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఎర్ర బాలమల్లయ్య, ఏఎన్ఎం నవనీత, వార్డు సభ్యులు శోభన్, నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఫరీదా, ఆశా వర్కర్లు అరుణ, లలిత, సమత, భాగ్య గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

కె వెంకటాపూర్‌లో దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఆరోగ్య తెలంగాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అనేక సేవలందిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్టు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ, ఉప సర్పంచ్ శేఖర్, ఎంపిటిసి భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, మాజీ సర్పంచి ధర్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, ఎంఎల్‌హెచ్ పి స్వాతి, ఏ ఎస్ ఎం రమ్య, అర్చన, ఆశా వర్కర్స్ కవిత, సునీత, బాలమణి, అంగన్వాడీ టీచర్ యశోద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యబోధన అందించడం జరుగుతుందని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించకుండా ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలు ప్రైవేటు పాఠశాలలు ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించడంతోపాటు విద్యార్థులకు యూనిఫామ్, మధ్యాహ్న భోజనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, లింగం,కుమార్, ప్రథమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



కోర్పోల్ రవి తండ్రి భౌతికకాయానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన క్రాంతిసేన సభ్యుడు కోర్పోల్ రవి.. అతని తండ్రి మానయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మృతుని ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి.. వారికి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



డాక్టర్ రాధికకు బెస్ట్ డాక్టర్ అవార్డు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్న రాధికకు బెస్ట్ డాక్టర్ అవార్డును ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోనే ఉత్తమ వైద్య సేవలను గుర్తించి బెస్ట్ డాక్టర్‌గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. తాను చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించే తనకు అవార్డు అందజేయడం తనకు మరింత బాధ్యత పెంచిందని ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని ఉత్తమ సేవలు అందిస్తానన్నారు.



అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెల్సుకుని బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల కోసం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



మృతుని కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-హత్నూర

అనారోగ్యంతో మృతి చెందిన టేకు మల్లేష్ కుటుంబానికి బీఆర్ఎస్ మండల నాయకులు నీరుడి నర్సింలు మిత్రబృందం ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. మల్లేష్ మృతితో.. అతని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. వారి కుటుంబ పరిస్థితి బాగా లేకపోవడంతో మిత్రులతో కలిసి సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొండి గోపాల్, అంకంపల్లి కృష్ణ, గోరేమియా, బిక్షపతి, ఎల్లేష్, రాజు, శంకర్, యాదుల్ల, చోటే మియా, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి
- జయలక్ష్మి నగర్‌లో రూ.90 లక్షల అంచనా వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో రూ.90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. కాలనీల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణాలతో పాటు ప్రధాన రహదారుల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని సాయి అంబికా కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు



- తహసీల్‌లో మొరాయిస్తున్న సర్వర్‌లు

నవతెలంగాణ-వట్‌పల్లి

బీసీ కులవృత్తిదారులకు ప్రభుత్వం రూ.లక్ష సాయం చేస్తామని ప్రకటించిన విషయం విధితమే. అయితే అంద ుకు దరఖాస్తుల కోసం ఈనెల 20వ తేదీని చివరి గడువుగా విధించింది. దీంతో మీసేవా, ఆన్‌లైన్ సెంటర్ల వద్ద దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. గడువు దగ్గర్లో ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆన్‌లైన్ సెంటర్‌లు ప్రజలతో కిక్కిరిసి పోతున్నాయి. అయితే కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాల యాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కుప్పలు తెప్పలుగా వస్తున్న దరఖాస్తులతో సర్వర్ మొరాయిస్తున్నది. రాత్రి సమయాల్లో కూడా ఆపరేటర్ అప్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ సర్వర్ మాత్రం పనిచేయట్లేదు. దీంతో అటు దరఖాస్తుదారులు, ఇటు కంప్యూటర్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వానంగా రేజింతల్-ఎల్గోయి రోడ్డు

- ముళ్లపొదలు, మూలమలుపులు, తెగిపోయిన రోడ్డుతో ప్రజలకు ఇక్కట్లు
- కనీసం సూచిక బోర్డులు కూడా లేవని ఆగ్రహం
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ నుంచి ఎల్గోయి పోయే బీటీరోడ్డు కొన్నేండ్ల క్రితం వర్షాల ధాటికి తెగిపోయి ప్రమాదరకంగా మారింది. అయినా నేటికీ ఆ రోడ్డును బాగు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా ఝరాసంఘం, కేతకి సంగమేశ్వర, సిద్ధి వినాయక, బర్దిపూర్, మల్లనగట్టు ఆలయాలకు నిత్యం వివిధ రాష్ట్రాల కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. రోడ్డు బాలేకపోవడంతో పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగా యి. అయినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఆనుకునే ముళ్ళపొదలు, మూలమ లుపులు, దీనికి తోడు తెగిపోయిన రోడ్డు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెటుకుని ప్రయాణిస్తున్నారు. మూలమలుపులో కనీసం ప్రమాద సూచిక బోర్డు కూడా లేకపోవడం పట్ల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్డునుబాగు చేయాలని కోరుతున్నారు.

పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో గల శ్రీ పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా బెజిగం శ్రీనివాస్ గుప్తా,గౌరవ అధ్యక్షులుగా విరూ పాక్షి, చంద్రశేఖర్, సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మనోహర్, ప్రధాన కార్యదర్శిగా రమేష్, అదనపు కార్యదర్శిగా కంకర శ్రీనివాస్, కోశాధికారిగా పవన్ కుమార్, ముఖ్య సలహాదారుగా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శంకర్ గౌడ్, రామనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వెంకటేష్, మూర్తిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. అధ్యక్షులుగా ఎన్నుకున్న వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

నేడు జిన్నారం మండల సభ

నవతెలంగాణ-జిన్నారం

నేడు(గురువారం) మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ రాములు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 :30 గంటలకు సమావేశం ఉంటుందని.. సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామ్‌చంద్ర రాజనర్సింహ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన రామచంద్ర రాజనర్సింహను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కి తనను నమ్మి నియమించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు పార్టీ క్రమశిక్షణకు లోబడి.. పార్టీ ఎదుగుదలకు గెలుపు కోసం పని చేస్తానన్నారు. అదేవిధంగా తనకు ఈ బాధ్యతలు రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జ్ జై శ్రీ , జిల్లా జిల్లా సహాయ ఇంచార్జ్ అట్లూరి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద. జగన్నాథ్, జిల్లా అధికార ప్రతినిధి చింతాల్ గాడ్ సుధీర్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కే జనార్దన్‌రెడ్డి, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బీజేపీ సంగారెడ్డి పట్టణ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా బీజేపీ నూతన పట్టణ కార్యాలయాన్ని ఆ పార్టీ పట్టణాధ్యక్షులు ప్రసాది రవి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ కార్యాల యం ద్వారా పట్టణ ప్రజల సమస్యలు తెల్సుకుని, జరగాల్సిన అభివృద్ధి కోసం కృషి చేయడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండపూర్ జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,పార్లమెంట్ కో కన్వీనర్ సంగమేశ్వర, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శ్రీపతి రావు, కౌన్సిలర్ నాయికోటి రమేష్, జిల్లా కార్యదర్శి మురళీధర్ రెడ్డి, మహిళ నాయకురాలు డా.అరుణ, లక్ష్మి, ఈశ్వరి రెడ్డి, కవిత, సుబ్బలక్ష్మి, మంజుల, నాగారం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులతో సామూహిక అక్షరాభాస్యం చేయించారు. అదేవిధంగా బాలసభ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను అందంగా అలకరించారు. కాగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సఫియా సుల్తానా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుతుబుద్దీన్, ఎస్ఎంసీ చైర్మెన్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

నవ తెలంగాణ రాయపోల్

ప్రైవేట్, కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తోందని జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. బుధవారం తిమ్మక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటులో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్, ఉపాధ్యాయురాలు రేణు మానస, ఎస్ఎంసి చైర్మన్ స్వామి పాల్గొన్నారు.

కేసీఆర్ స్పెషల్ సాంగ్ ఆల్బమ్ ఆవిష్కరణ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు ముక్కపల్లి శ్రీనివాస్ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై చేసిన కేసీఆర్ స్పెషల్ సాంగ్ ఆల్బమ్‌ను బుధవారం దుబ్బాక మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మెదక్ ఎంపీ ఆవిష్కరించారు. అనంతరం అల్బమ్ సంబంధించిన "ఊరూ కదిలింది లల్లాయిరే" ఆడియో సాంగ్ ని ఎంపీ విని...ముక్కపల్లి శ్రీనివాస్ ని (రచయిత) అభినందించాడు. ఆల్బమ్ ఆవిష్కరణలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీ కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు ఆశ స్వామి ఇల్లందుల శ్రీనివాస్ ఆశ యాదగిరి పల్లె రామస్వామి గౌడ్ టిఆర్ఎస్ నాయకులు గన్నే భూమ్ రెడ్డి, నారా గౌడ్, రాజిరెడ్డి, పలువురు సర్పంచులున్నారు

కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్సీ

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని కోరారు. కంటి వెలుగు కార్యక్రమం అద్భుతమన్నారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 20వ వార్డ్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు రచకొండ శ్రీనివాస్, నాయకులు మోచే ప్రభాకర్ , నాయకులు వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లించాలి

నవతెలంగాణ-నంగునూరు

రైతులు అమ్మిన ధాన్యం డబ్బులు చెల్లించాలని వైఎస్సార్ టీపీ జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి కన్వీనర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన రైతులకు నెలరోజులు దాటుతున్న రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాలు రైతు వేదికల దగ్గర నిర్వహించిన అధికార పార్టీ నాయకులకు రైతు సమస్యలు కనబడకపోవడం విడ్డురంగా ఉందని తెలియజేశారు. 48 గంటల్లో డబ్బులు జమచేస్తామని చెప్పిన మాటలు పూర్తిగా అవాస్తవమని ఆరోపించారు. ప్రతి రోజు రైతు సంక్షేమమంటూ ఊదర గొడుతున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకొని వడ్ల డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో జమచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల సమస్యలపై రైతులతో కలిసి ఆందోళనకు దిగవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళ మృతి

నవతెలంగాణ-దౌల్తాబాద్

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాహనం మీద నుండి కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల్ గ్రామానికి చెందిన రోడ్డ నాగరాణి(25), భర్త రామకృష్ణ కలిసి మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కర్ణంపల్లి ఎల్లమ్మ దేవాలయం వద్దకు టీఎస్ 36 ఏ 69 30 గల ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. తన 15 మాసాల బాబుకు పాలిస్తున్న తరుణంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి మృతి చెందింది. మృతురాలు తండ్రి బైరయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని తాపీ మేస్త్రీ ఆత్మహత్య

నవ తెలంగాణ రాయపోల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తాపీ మేస్త్రీ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం రామచంద్ర కోట గ్రామానికి చెందిన దర్శనం జాను(32) సంవత్సరం క్రితం రాయపోల్ మండలంలోని రాంసాగర్ గ్రామానికి వలస వచ్చాడు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో అద్దెకు ఉంటూ తాపీ మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం రాత్రి భార్య పుష్పతో గొడవపడ్డాడు. భార్య పిల్లలు నిద్రిస్తుండగా అర్ధరాత్రి అద్దె ఇంట్లోనే దూలానికి చీరతో ఉరేసుకున్నాడు. శబ్దం రావడంతో గమనించిన భార్య స్థానికుల సహాయంతో వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి జాను మృతి చెందాడు. మృతుడి సోదరుడు దర్శనం ఇరిమియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-తొగుట

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేశామని సర్పంచ్ మంగ రేణుకా నర్సింలు తెలిపారు. బుధ వారం మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన మ్యాకల సత్తయ్య కొద్దీ రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ ఐలయ్య,షేక్ అభిద్ హుస్సేన్, రేణు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన బొమ్మ నర్సింహా (55) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల నగదు సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు బొమ్మ యాదగిరి, భీరయ్య, కనకయ్య, యాదగిరి, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు కౌన్సిలర్ సాయం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలోని ధర్మాజీపేట 9వ వార్డులో ఇటీవలే మరణించిన ఖాజపురం రామస్వామి, బుట్ట సుదర్శనం కుటుంబ సభ్యులను వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి బుధవారం పరామర్శించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు రామస్వామి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, సుదర్శనం కుటుంబ సభ్యులకు రూ.2 వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు రవీందర్ గౌడ్, నాయకులు శివరాజం గౌడ్, లోకం మల్లేశం, చిందాకి స్వామి, తుపాకి మల్లేశం, వనం పోచయ్య బత్తుల రాజు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో ఇటీవల గడ్డం యాదవ్వ మృతి చెందారు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో బుధవారం యాదవ్వ కుటుంబ సభ్యులకు స్థానిక సర్పంచ్ దోశల బాలనర్సు రూ.5,000 అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి, డేవిడ్ రాజు, గడ్డం వెమయ్య, స్వామి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవ తెలంగాణ-దుబ్బాక



తెలంగాణ రాష్ట్రమేర్పడి 9 ఏళ్ల పూర్తయి 10 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుందని, ఈ 9 ఏళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్స్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్యాతిథిగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వైద్యులు,వైద్య సిబ్బంది కోవిడ్ సమయంలో చేసిన సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వం వీరికి అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల్ని ఏనాడు పట్టించుకోలేదని అందుకే ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలయ్యేవారని గుర్తు చేశారు.వైద్యం అందించలేని అప్పటి ప్రభుత్వాల హయాంలో సర్కారు వైద్యం అంటేనే ప్రజలు జంకేవారని సీఎం కేసీఆర్ సర్కారు వచ్చాకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుంది

ప్రజలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబాలు బలపడతాయని భావించిన సీఎం కేసీఆర్ 14 ఏళ్ళు పోరాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్న ఘనత కెసిఆర్ సర్కార్ దేనని ఎంపీ అన్నారు. ఈరోజు దేశం మొత్తం తెలంగాణ హెల్త్ డిపార్ట్మెంట్ వైపే చూస్తుందన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ,పట్టణాలకు బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో పల్లె దవాఖానాలు గతంలో ఉండేనా అని ప్రశ్నించారు.ఇవన్నీ సీఎం కేసీఆర్ వచ్చాకే సాధ్యమైందన్నారు.

కెసిఆర్ సర్కార్‌కు కృతజ్ఞతలు

తనకు కొన్నేళ్లుగా డయాలసిస్ ఉందని చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లే వాడినని దుబ్బాకకు చెందిన దుద్దెడ పర్శరాములు చెప్పారు. సీఎం కేసీఆర్ సర్కారు ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాలతో తనకు ఖర్చుల భారం తప్పిందన్నారు. అలాగే డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్, బస్సు సౌకర్యం, ఇంజక్షన్లు ఉచితంగా అందిస్తున్నారని, సీఎం కేసీఆర్ సర్కారుకు కృతజ్ఞతలు తెలిపారు.

తిమ్మాపూర్ పిహెచ్‌సికి అత్యుత్తమ అవార్డు

మెరుగైన సేవలందిస్తున్న మండల పరిధిలోని తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అత్యుత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ డా.భార్గవికి ఎంపీ చేతుల మీదుగా శీల్డ్‌ను అందజేశారు. సక్సెస్‌పుల్ ఆపరేషన్లు చేస్తున్న దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని కొంతమంది వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వినోద్ బాబ్జి,డా.అజీముద్దీన్, జిల్లా మీడియా ఆఫీసర్ మదన్ మోహన్,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్ రెడ్డి,కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు,దుబ్బాక ఏరియా ఆసుపత్రి, తిమ్మాపూర్, రామక్కపేట పిహెచ్ సి ల వైద్య సిబ్బంది, నియోజకవర్గ పరిధిలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు

బూరుగుకుంట చెరువును కాపాడాలి

- మెదక్ ఎంపీకి బల్వంతాపూర్ గ్రామస్తుల వినతి
- సమస్యపై తహసీల్దార్‌తో ఫోన్లో ఎంపీ సంభాషణ

నవతెలంగాణ దుబ్బాక రూరల్







కబ్జాకు గురవుతున్న బూరుగుకుంట చెరువును కాపాడాలని బల్వంతాపూర్ గ్రామస్తులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి బుధవారం విన్నవించారు. ఈ మేరకు దుబ్బాక మండల కేంద్రంలో ఎంపీని బల్వంతాపూర్ గ్రామస్తులు కలిసి వినతపత్రం అందజేశారు. గ్రామంలోని 'బూరుగుకుంట చెరువును' అదే గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి, రాత్రింబవళ్ళ టిప్పర్ల ద్వారా మట్టి కొడుతూ అక్కడున్న చెరువు ఆనవాళ్ళు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను తాము అడ్డుకున్నా కూడా పనులు జరుగుతున్నాయని ఆ చెరువులోనే బతుకమ్మ వేసి పండగలు జరుపుకుంటామని, నేడు ఆ చెరువు పూర్తిగా అన్యాక్రాంతమైతే ఇక బతుకమ్మను ఏ చెరువులో వేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామస్తులు, రైతుల ద్వారా ఎంపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుబ్బాక తహసీల్దార్ సలీమ్ మియాతో పాటు పలు శాఖల అధికారులతో ఎంపీ ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు

చెరువును కాపాడాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో బూరుగుకుంట చెరువు కబ్జా గురయ్యింది. దీంతో ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ.... బల్వంతపూర్ గ్రామస్తులు, రైతులు బుధవారం దుబ్బాక తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువును కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్వంతపూర్ గ్రామస్తులు రైతులు ఉన్నారు

వరి పంట సాగుపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామంలో సర్పంచ్ కాశ బోయిన సంపత్ ఆధ్వర్యంలో వరి పంట సాగుపై ఏఈఓ శ్రీలత బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు వరి పంట విషయంలో అనేక చర్యలు పాటించాలని అన్నారు. గత 2-3 సంవత్సరాల నుంచి యాసంగిలో వేసిన వారి ఇతర ఆరుతడి పంటలు కోత దశలో అకాల వర్షాలకు వడగండ్ల వానకు గురై నష్టం జరుగుతోందని అన్నారు. దీని అధిగమించాలంటే వరి పంటను ముందస్తుగా సాగు చేసి పంట కోతను అక్టోబర్ మూడవ వారం నుంచి నవంబర్ మొదటి వారంలోగా పూర్తి చేసినట్లయితే , రెండవ పంట సాగుకు నేల తయారీ అనుకూలమైన సమయం ఉంటుందని అన్నారు. యాసంగి వారి సాగు నారుమడులను నవంబర్ 15 నుంచి 20 మధ్యలో చేపట్టినట్లయితే మార్చి చివరి వరకు లేదంటే ఏప్రిల్ మొదటి వారంలో పంట కోతలను పూర్తి చేసుకోవచ్చని తెలియజేశారు. దీనివల్ల వడగండ్ల వాహనాలు అకాల వర్షాల నుండి రక్షించుకోవడానికి వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యారోగ్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

వైద్య ఆరోగ్య దినోత్సవ సందర్భంగా బుధవారం నంగునూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సిబ్బంది పనులు పంపిణీ చేశారు. సందర్భంగా డాక్టర్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పు జరిగిందన్నారు.. పెద్ద ఆస్పత్రులు ఎంతో అభివృద్ధి సాధించాయని తెలిపారు. మారుమూల పల్లెల్లో సైతం పల్లెదావకండ్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది నియమించి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలలో మంజూరు చేస్తూ దేశంలోనే వైద్యరంగం పట్ల రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ శ్రావణి, పుష్ప, సల్మా, సంతోష్, లలిత, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు షాకీర్, ఫార్మసిస్ట్ వెంకట్, శ్రీకాంత్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్యకేసులో నిందితురాలి అరెస్టు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

వృద్ధురాలిని కత్తితో పొడచి చంపి బంగారు వస్తువులను దొంగలించిన కేసులో నిందితురాలిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు సీపీ ఎన్.శ్వేత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 7వ తేదీన నారాయణరావుపేట మండలం గుర్రాలగొంధి గ్రామంలో బాలగొని లింగవ్వ(75) ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు, ఇంట్లోకి వచ్చి ఆమెను మెడపై పొడిచి చంపి, ఆమె బంగారు వస్తువులను ఎత్తుకెళ్లినట్లు మృతురాలి మేన కోడలు బుర్ర కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చిన్నకోడూర్ పోలీసులు, రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కోణాలలో పరిశోధన చేశారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన దయ్యాల సుజాతను నిందితురాలిగా గుర్తించారు. ఆమె ఈ నెల 2వ తేదీన గుర్రాలగొంది గ్రామానికి చేపలు అమ్ముకోవడానికి వచ్చి ఒంటరిగా వున్న వృద్ధురాలిని గమనించి, ఆమె మెడలో ఉన్న భంగారు వస్తువులను దొంగలించి అప్పులు కట్టాలని నిర్ణయించుకొంది. పథకం ప్రకారం 7వ తేదీన మళ్లీ గ్రామానికి చేపలు అమ్మడానికి వచ్చి, లింగవ్వ ఒక్కతే ఇంట్లో ఉండగా, అక్కడే ఉన్న కత్తితో ఆమెను పొడిచి చంపింది. ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును, గుండ్లను ఆమె మెడలో నుండి దొంగలించింది. సుజాత భర్త సంపత్ రెండు సంవత్సరాల క్రితం ప్రమాదంలో కాళ్లు విరిగి ఏ పని చేయకుండా ఇంటివద్దే ఉంటున్నాడు. గత ఏడాది కూతురి పెళ్లికి చేసిన అప్పుల భారం మీద పడటంతో తాను నేరం చేసినట్లు ఒప్పుకుంది. ఆమె వద్ద నుండి దొంగిలించిన బంగారు వస్తువులను, లింగవ్వను చంపడానికి ఉపయోగించిన కత్తిని, స్వాధీనం చేసుకుని, ఆమెను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు సీపీ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన సిద్దిపేట ఏసీపీ దేవా రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, చిన్నకోడూర్ ఎస్సై శివానందం, కానిస్టేబుళ్ల కమలాకర్ రెడ్డి, పరుశరాములు, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్, లను సీపీ అభినందించి నగదు రివార్డ్ అందజేసారు. సీసీ కెమెరాలు, టెక్నాలజీతో కేసును ఛేదించడం జరిగిందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు, వాటి రిపేర్ కోసం గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

మహిళ హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మహిళ హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు శిక్ష పడింది. బుధవారం గజ్వేల్ ఏసీపీ ఎం.రమేష్ నేరస్తుడి వివరాలను విడుదల చేశారు. శాస్త్రి నగర్ వేములవాడ పట్టణం రాజన్న సిరిసిల్ల జిల్లాకు కైరి వెంకటేష్ ఏ వెంకీ అనే వ్యక్తి మహిళ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బుధవారం నేరం రోజులవడంతో అతనికి యావజ్జీవ కారాగార శిక్ష జీవిత ఖైదు పడింది. హత్యకు గల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... న్యాలకంటి లక్ష్మీరాజ్యం గ్రామం మండలం ఎల్లారెడ్డిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లా లక్ష్మీ ప్రసన్న కాలనీ గజ్వేల్‌లో తన చిన్న కూతురు దివ్య (24) వృత్తి ఏపీజీవీబీ బ్యాంక్‌లో క్లర్క్‌గా పని చేస్తుండేది. ఆమె వివాహం 26-02-2020న వరంగల్ కు చెందిన సందీప్ బ్యాంక్ ఎంప్లాయ్‌తో నిశ్చయమైంది. గతంలో వ్యాపార రీత్యా వేములవాడలో ఉన్నారు. ఆ సమయంలో నేరస్థుడు వెంకీ నాలుగు సంవత్సరాల నుండి దివ్యను పెళ్లి చేసుకుంటానని వెంబడిస్తున్నాడు. పెద్దల సమక్షంలో మాట్లాడి చాలాసార్లు నచ్చ చెప్పారు. అయినా నేరస్థుడు 18-02-2022 రోజు రాత్రి 8:20 గంటలకు గజ్వేల్‌లో కిరాయి ఉంటున్న ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేనిది చూసి దివ్యతో గొడవపడి కత్తితో ఆమె వీపు మీద, కుడి భుజంపై, పొత్తికడుపులో కుడి వైపు ఇష్టం వచ్చినట్లు పొడిచి పరారయ్యాడు. తీవ్ర గాయాలు ఇవ్వడంతో దివ్య అక్కడికక్కడే మృతి చెందింది. అప్పటి ఎస్సై సంగమేశ్వర్ కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ ఆంజనేయులు కేసు పరిశోధన ప్రారంభించారు. నేరస్తుడిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది. సంఘటన జరిగినప్పుడు ఇన్చార్జి సీపీగా ఉన్న పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి నేరం జరిగిన తీరు పరిశీలించారు. నేరస్తునికి చట్ట ప్రకారం శిక్ష పడేటట్లు చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. గజ్వేల్ సిఐ వీరప్రసాద్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సాక్షులు కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేశారు. బుధవారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జ్ సిద్దిపేట డా టి.రఘురాం ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తునిపై నేరం రుజువైందన్నారు. నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష (జీవిత ఖైదు), రూ.వెయ్యి జరిమానా విధించారు. నేరస్తునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్ లింగం తన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుళ్లు దేవేందర్ రాజిరెడ్డి, కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు సహకరించ్చారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను, ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ శ్వేత అభినందించారు.

కాల్వపై స్లాబ్ ఏర్పాటుకు నిధులు మంజూరు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న రజకుల ఆరాధ దైవం అయిన మడేలయ్య దేవాలయం ఎదుట మత్తడి కాల్వపై స్లాబ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య తెలిపారు. బుధవారం దేవాలయం ఆవరణలో కౌన్సిలర్ ఆడెపు నరేందర్,అంజయ్య మాట్లాడుతూ నిధులు మంజూరు చేయించిన జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి,బీఆర్ఎస్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్ రెడ్డి అందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.దేవాలయ అభివృద్ధి కోసం మరో రూ.10 లక్షలు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శనిగారి యాదగిరి, తుమ్మలపల్లి శ్రీనివాస్, బసవరాజు యాదగిరి, తుమ్మలపల్లి కనకయ్య, రాచకొండ శ్రీనివాస్, ఎర్రోళ్ల పరశురాములు, తుమ్మలపల్లి అంజయ్య, శివగారి శ్రీకాంత్, తుమ్మలపల్లి బాలయ్య, రాచకొండ చంద్రయ్య, కొమురవెల్లి రవి, పాపి గారి రాకేష్, పాపిగారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ అధికారులవి ఆధారాలు లేని సోదాలు

నవ తెలంగాణ-దుబ్బాక



ఐటీ అధికారులు చెప్పే దొకటి చేసేదొకటని, ఎలాంటి ఆధారాల్లేని సోదాలు చేస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలో విలేకరులతో ఎంపీ మాట్లాడారు. 1986 లోనే పాన్ కార్డు తీసుకుని చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నామన్నారు. తనదంతా వైట్ పేపర్ బిజినెస్ అని స్పష్టం చేశారు. తాను చేస్తున్న వ్యాపారాలకు సంబంధించిన జిఎస్ టి, సిఎస్ టి, ఇన్కమ్ టాక్స్ 100 శాతం క్లియర్‌గా ఉన్నాయన్నారు. ఎన్నికల వేళ కొంతమంది గిట్టనివాళ్లు తనపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇన్నేళ్ల నుండి లేని తనిఖీలు ఇప్పుడే ఎందుకు చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. ప్రజా నాయకులైన తమను బద్నాం చేయాలన్న కుట్రలో భాగంగానే ఇలాంటి సోదాలు చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ దుబ్బాక,అక్బర్ పేట- భూంపల్లి పట్టణ, మండలాల అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్,బాణాల శ్రీనివాస్, జీడిపల్లి రవి, పలువురు సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తెలంగాణకు వైద్య ఆరోగ్యశాఖ కీలకం



నవ తెలంగాణ -గజ్వేల్

అతి కీలకమైన వైద్యారోగ్య శాఖ రూ.250 కోట్లతో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ఆరోగ్యశాఖ పై దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ శిశువులు సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖకు అత్యధిక ప్రాధాన్యతతో నిధులు కేటాయింపు జరిగినట్లు తెలిపారు. ప్రజా ఆరోగ్యంకు సర్కార్ పెద్దపీట, గజ్వేల్‌లో జిల్లా ఆసుపత్రి ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా బస్తీ దవాఖానాల ఏర్పాటు, కార్పొరేట్ వైద్యానికి దీటుగా మంత్రి హరీష్‌రావు సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు వైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంపు , ఆసుపత్రుల్లో మెరుగైన వసతుల కల్పన చేస్తున్నమన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి వివాహం జరిగే వరకూ సర్కార్ అన్ని రకాలుగా ప్రోత్సాహం , దేశంలో ఈ పతకాలు ఎక్కడ అమలైన దాఖలాలు కనిపించవు , ఆదర్శంగా కేసీఆర్ కిట్టు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

ముదిరాజులకు రూ.లక్ష రుణం అందించాలి

- ముదిరాజు సంఘం నాయకుడు గణపతి ముదిరాజ్

నవ తెలంగాణ మిరుదొడ్డి



ముదిరాజ్‌లకు ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ప్రతి అరులైన వారికి ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో లక్ష రూపాయల రుణాన్ని అందించాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు మేకల గణపతి ముదిరాజ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజులకు తప్పనిసరిగా నిరుపేద కుటుంబాలకు తప్పనిసరిగా 100 శాతం సబ్సిడీ ద్వారా లక్ష రూపాయల రుణాన్ని అందించాలని డిమాండ్ చేశారు. బీసీల కు ప్రభుత్వ లక్ష రూపాయల రుణాన్ని అందిస్తానని చెప్పింది కానీ ముదిరాజులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు .తెలంగాణ ప్రభుత్వం కులాల పేరుతో విభజించి పాలించడం సరికాదన్నారు నిరుపేయలందరినీ ప్రభుత్వం గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కనకరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అన్ని కులాలకు లక్ష సహాయం అందించాలి

నవతెలంగాణ-నంగునూరు

బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కొన్ని కులాలకే అవకాశం కల్పించి మిగితా కులాలవారిని విస్మరించి వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరోద్యోగ వ్యవస్థను పెంచి పోషిస్తుందని ఆరోపించారు.ఎన్నికల ముందు నిర్యోద్యోగ భృతి అందిస్తామని చెప్పి మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు చడి చప్పుడు లేకుండా వాటిని దళితబందు మళ్లించి మేము ఏదో గొప్ప చేస్తున్నామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందని తెలియజేశారు. మైనార్టీ విషయానికి వస్తే కార్పొరేషన్ రుణాలు అందిస్తామని నిరుద్యోగులనుంచి దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం ఇంటర్వ్యూలు నిర్వహించి ఇంతవరకు సబ్సిడి డబ్బులు మంజూరు చేయకపోవడంతో ఆఫీసులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం జిమ్మికులు చేసి ఓట్లు లబ్ది పొందేందుకే రుణాల పతాకాన్ని ముందుకు తెచ్చిందని తెలియజేశారు. కులాలమీద ప్రేమ చూపుతున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచించాలని కోరారు.

దశాబ్ది ఉత్సవాలు చారిత్రాకం

నవతెలంగాణ- గజ్వేల్



2014 నుండి 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలు చారిత్రకంగా నిలుస్తాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. దశాబ్ద ఉత్సవాలు నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తప్ప చేసేది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల గజ్వేల్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు అడుగు వేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గజ్వేల్ అభివృద్ధితో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని, ముఖ్యమంత్రి సూచనలు సలహాలు పాటిస్తూ రాత్రింబవలు కష్టపడటంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. మూడోసారి హార్ట్ ట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ముందు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు, రైల్వే లైన్ గజ్వేల్ పట్టణానికి రా రావడం గొప్ప అవకాశం అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలకు అనేక విషయాలు వివరిస్తున్నామన్నారు.